


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 21-08-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 42 సంచిక : 297 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## విజయవంతంగా చంద్రుని కక్ష్యలోకి చంద్రయాన్-2

- సెప్టెంబర్ 7న జాబిల్లి పైకి
- ఇస్రో ఛైర్మన్ కే. శివన్



బెంగళూరు: చంద్రయాన్-2 ప్రాజెక్టులో మంగళవారం అత్యంత కీలక ఘట్టాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ కే.శివన్ ప్రయోగ వివరాలను ప్రజలకు వివరించారు. ఇక నుంచి జరగబోయే అన్ని ప్రక్రియల్ని సాంకేతిక అంశాలతో సహా వివరించారు. చంద్రయాన్-2లో కీలక ఘట్టాన్ని తరువాయి 2లో..

## బ్యాడ్మింటన్‌లో సంచలనం

- దూకుడు పెంచి..
- డాన్‌ను వణికించిన ప్రణయ్



వార్త 8వ పేజీలో..



### 'దేశ అంతర్గత వ్యవహారాల్లో

# జోక్యాన్ని సహించం

## లాత్వియా దేశ అధ్యక్షుని ఘనస్వాగతం

## స్వాతంత్ర్య సమరయోధుల స్థూపం వద్ద వెంకయ్య నివాళి

## ఇరుదేశాల మధ్య పరస్పర సహకారంపై చర్చలు

రిగా : లాత్వియా దేశ అధ్యక్షుడు లేవిట్స్‌తో భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సమావేశమై రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, విద్య రంగంపై చర్చలు జరిపారు. లిథువేనియా, లాత్వియా, ఎస్టోనియాలో ఐదు రోజుల పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి మంగళవారం ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా భారత- లాత్వియా దేశాల మధ్య పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు వచ్చి మైత్రి సంబంధాలు మరింత పటిష్టం కావాలని అభిలాషించారు.

లాత్వియా స్వాతంత్ర సమరయోధుల స్థూపం వద్ద నివాళులర్పించిన వెంకయ్య నాయుడు అనంతరం ఆ దేశ చారిత్రక మ్యూజియంను తరువాయి 2లో..

### సమన్వయంతో పనిచేశాం

## తీవ్ర నష్టాన్ని నివారించగలిగాం

- బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది
- టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది
- మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం : గోదావరి, కృష్ణా వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు, ఎమ్మెల్యేలు సమన్వయంతో పని చేయడంతో ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా నివారించగలిగామని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి బొత్స మాట్లాడుతూ వరద నిర్వహణలో ప్రభుత్వం చాలా వేగంగా పని చేసిందని బాధిత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వరద నిర్వహణకు సంబంధించి బాధితులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని తరువాయి 2లో..



# ఉగ్ర కుట్రకు పాల్పడే అవకాశం

## ఇంటిలిజెన్స్ బ్యూరో హెచ్చరిక

## ముమ్మరంగా తనిఖీలు



గాంధీనగర్: భారీ ఉగ్రకుట్రకు పాల్పడేందుకు దేశంలోకి ఉగ్రవాదులు చొరబడ్డారని ఇంటిలిజెన్స్ బ్యూరో హెచ్చరించింది. గుజరాత్ సరిహద్దుల నుంచి అఫ్గనిస్తాన్‌కు చెందిన నలుగురు ఉగ్రవాదులు దేశంలోకి ప్రవేశించారని ఐబీ గుర్తించింది.

ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా గుజరాత్ వ్యాప్తంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అఫ్గనిస్తాన్ చెందిన నలుగురు ఉగ్రవాదులు ఆ దేశ పాస్‌పోర్టుల ద్వారా దేశంలోకి ప్రవేశించారని నిఘా వర్గాలు ధృవీకరించాయి.

ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న నలుగురు వ్యక్తుల ఛాయా చిత్రాలను కూడా నిఘా వర్గాలు విడుదల చేశాయి. ఈ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ, గుజరాత్, రాజస్తాన్‌తో పాటు ఉత్తర భారతంలోని మరిన్ని ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేశారు. భారీ ఉగ్రకుట్రకు వారు పాల్పడే అవకాశం ఉందని నిఘా వర్గాలు కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశాయి.

### పంజాబ్‌లో భారీ వర్షాల కారణంగా

## ఉరకలు.. పరవళ్లతో యమున..

- ఢిల్లీకి పొంచి ఉన్న ముప్పు
- అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం
- సీఎం సమీక్ష



న్యూఢిల్లీ: ఉత్తర భారతంలో కురుస్తున్న భారీ వర్షాలకు యమున నది ఉధ ృతంగా ప్రవహిస్తోంది. భారీ వరదలతో? 205 మీటర్ల ఎత్తులో నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దీంతో దేశ రాజధాని ఢిల్లీకి భారీ వరద ముంపు పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. యమునా నది వరద ఉధ ృతి క్రమంగా పెరుగుతుండటం ఢిల్లీ వాసులు ఆందోళనకు గురువతున్నారు.

ఢిల్లీలో వరద పరిస్థితిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సమీక్షించారు. వరద మరింత పెరిగితే తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను అప్రమత్తం చేశారు.

గత కొద్దిరోజులుగా దక్షిణాదిని వణికిస్తోన్న వరదలు ఇప్పుడు ఉత్తర భారతంపై ప్రతాపాన్ని చూపుతున్న విషయం తెలిసిందే. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ రాష్ట్రాలను వరదలు ముంచెత్తుతున్నాయి. పంజాబ్‌లో భారీ వర్షాల కారణంగా యమున, సట్లెజ్, బియాస్ నదులు ఉధ ృతంగా ప్రవహిస్తున్నాయి.

## ఆర్టీసీ విలీనంపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ

అమరావతి: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా అంశంపై వేర్వేరు మంత్రివర్గ ఉపసంఘాలు సచివాలయంలో సమావేశమయ్యాయి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై త్వరితగతిన విధి విధానాలను రూపొందించాలని మంత్రివర్గ ఉపసంఘం నిపుణుల కమిటీని ఆదేశించింది. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పేర్ని నాని, పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని, విశ్రాంత ఐపీఎస్ అధికారి తరువాయి 2లో..




## టీడీపీ హయాంలో బీసీలకు తీవ్ర అన్యాయం

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి శంకర్ నారాయణ

అమరావతి : గత ప్రభుత్వంలో బీసీ సంక్షేమ పథకాల్లో అవకతవకలు జరిగాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి శంకర్ నారాయణ విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. బీసీ సంక్షేమానికి చెందిన రూ. 1,432 కోట్లను ఇతర శాఖలకు మళ్లించారని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లకు రెండేళ్లుగా అద్దె చెల్లించలేదని తెలిపారు. మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ కార్పొరేషన్‌ల ద్వారా రాజకీయాలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. బ్యాంకులతో రుణాల ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. ఇతర అక్రమాలపై విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు.

## నవయుగ వ్యాజ్యంపై ముగిసిన వాదనలు

### తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు



అమరావతి: పోలవరం జలవిద్యుత్ ప్రాజెక్టు ఒప్పందం రద్దుపై నవయుగ సంస్థ దాఖలు చేసిన వ్యాజ్యంపై ఏపీ హైకోర్టులో వాదనలు ముగిశాయి. అర్థాంతరంగా తమ ఒప్పందాన్ని రద్దు చేయడం, రాష్ట్ర ప్రభుత్వం రివర్స్ టెండరింగ్‌కి వెళ్లడాన్ని వ్యతిరేకిస్తూ నవయుగ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కాంట్రాక్టును రద్దు చేస్తూ ఆగస్టు 14న ఏపీ జెన్‌కో (హైడల్ ప్రాజెక్ట్) చీఫ్ ఇంజినీర్ జారీ చేసిన ఉత్తర్వులను కొట్టేయాలని నవయుగ డైరెక్టర్ వై.రమేశ్ హైకోర్టులో సోమవారం వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ఉన్నత తరువాయి 2లో..

## జాతీయ కరాటే పోటీల్లో నారాయణ విద్యార్థులకు పతకాలు



నర్సీపట్నం: పశ్చిమగోదావరి జిల్లా చాగల్లులో ఈ నెల 17, 18 తేదీల్లో జరిగిన జాతీయ కరాటే, కుంగ్‌ఫూ ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీల్లో నర్సీపట్నం నారాయణ స్కూల్‌కి చెందిన నలుగురు విద్యార్థులు పతకాలు సాధించారు. సుంకరి ప్రదీప్(13) బంగారు పతకం, మాతే ఉదయ్‌భాస్కర్(13), రజిత పతకం, పోతల భాస్కర్(13), నల్లబెల్లి మౌనికలు కాంస్య పతకాలు సాధించినట్టు నింజాస్ అకాడమీ వ్యవస్థాపకులు కె.అబ్బు తెలిపారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## మీ సేవ నిర్వాహకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



మాకవరపాలెం: ప్రస్తుత ప్రభుత్వ నూతన విధానాలతో మీ సేవల మనుగడకు దెబ్బతినే పరిస్థితి ఉందని, గ్రామ వాలంటీర్ల నియామకంతో మీ సేవలో అందిస్తున్న సర్వీసులన్ని వాలంటీర్లకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో మీ సేవ ఆపరేటర్లలో ఆందోళన వ్యక్తమౌతుంది. ఈ మేరకు రాష్ట్ర మీ సేవ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రంలో ఉన్న అన్ని మండలాల్లో తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేయాలని నిర్ణయం మేరకు మంగళవారం ఉదయం మాకవరపాలెం తహశీల్దార్ రాణీఅమ్మాజికి మీ సేవ ఆపరేటర్లు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో సుమారు 9వేల మీ సేవ కేంద్రాలు ఉన్నాయని, నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా ఎంతో కష్టపడి సుమారు 14 సంవత్సరాలుగా పని చేస్తున్నామని, ఇటీవల గ్రామ వాలంటీర్ల నియమకంలో సర్వీసులన్ని పక్కన పెట్టే విధంగా ఉందని, దీంతో రాష్ట్రంలో ఉన్న మీ సేవ ఆపరేటర్ల ఆదాయం తగ్గిపోవడంతో పాటు జీవనోపాధి కోల్పోవడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా వినతిపత్రం అందజేయాలని రాష్ట్ర వ్యాప్తంగా తీర్మానం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రామ సచివాలయాల్లో మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కోరుతున్నట్లు వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మీ సేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# నవరత్నాల అమలే లక్ష్యం

## ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్



నాతవరం: నవరత్నాల అమలు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్ చెప్పారు. మంగళవారం మండలంలో పర్యటించారు. ముందుగా నాతవరం ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఎస్సీ కాలనీలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి అంగన్వాడీ కేంద్రం వద్ద మొక్కలు నాటారు. అనంతరం నిరుద్యోగ యువతకు కాంపిటేటివ్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం గుమ్ముడుగొండ, చమ్మచింత గ్రామంలో పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించింది. మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ఓట్లు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. ముఖ్యంగా మహిళలు తమ ప్రభుత్వం గెలుపుకు సహకరించారని చెప్పారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో గ్రామవాలంటీర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతీ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వాలంటీర్లతో పాటు గ్రామ సచివాలయాల ఏర్పాటుకు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి తాను కృషిచేస్తున్నానన్నారు. కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల పోతురాజు, గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లి వరహాల బాబు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి



నాతవరం: నాతవరం మండలంలో విద్యుత్ అంతరాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంగవారం స్థానిక బిజెపి నాయకులు విద్యుత్‌శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎల్.విక్రమ్ మాట్లాడుతూ గత నెల రోజుల నుండి నాతవరం మండలంలో 96 గ్రామాల్లో రోజుకు 40 సార్లు విద్యుత్‌కి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ రావడం, పోవడం వలన గృహోపకరణాలు, విలువైన ఎలక్ట్రానిక్ సామాన్లు పూర్తిగా కాలిపోతున్నాయన్నారు. రైతులు, రాత్రి పూట నీటిని పొలాలకు పెట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మీ సేవ కేంద్రాల వద్ద కూడా విద్యుత్ సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గ్రామాల్లో కుళాయి నీరు రాక ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారన్నారు. గ్రామస్థాయిలో విద్యుత్‌శాఖ సిబ్బంది సక్రమంగా పని చేయకపోవడం, ఇన్‌చార్జ్ ఎఇని తొలగించి పర్మినెంట్ ఎఇని నియమించి కరెంట్ కష్టాలు తీర్చాలని వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొంప సత్యనారాయణ, వానపల్లి భవానీ, రుషి, సిహెచ్.నారాయణ పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపి మరియు పిఎంపిలను హెల్త్ ప్రొవైడర్స్‌గా గుర్తించాలి : వై.నాగేశ్వరరావు



అన్నవరం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేషనల్ మెడికల్ కౌన్సిల్ బిల్ ప్రకారం పొందిపరచిన సెక్షన్ 32 ద్వారా క్వాలిఫై డాక్టర్స్ పర్యవేక్షణలో సామాజిక వైద్య సహాయకులుగా తీసుకొని మారుమూల రోడ్డు రవాణా సౌకర్యం లేని ప్రాంతాలలో అనుభవ ప్రాతిపదికన ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్.ఎమ్.పి మరియు పి.ఎం.పి లకు శిక్షణ ఇచ్చి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రాథమిక వైద్యసంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు కోరడమైనది. ఈ సందరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరెళ్ళ గణపతిరావు మాట్లాడుతూ అనేక దశాబ్దాల గా క్వాలిఫై డాక్టర్స్ వద్ద ఐదు నుండి పది సంవత్సరాలు పైగా వైద్య సహాయకులు గా పని చేసిన అనుభవంతో క్వాలిఫై డాక్టర్స్ అందుబాటులో లేని ప్రాంతాలలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ మేము ఈ సమాజంలో భాధ్యత గల పౌరులు గా ప్రజలకు మూఢనమ్మకాలు పై విజ్ఞానాన్ని అందిస్తూ ప్రభుత్వం నిర్వహించే ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలకు పల్స్ పోలియో,టిబి,ఎయిడ్స్, వ్యాధి నిరోధక టీకాలు, అక్షరోద్యమ, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అనే సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యమై ఏవిధమైన లబ్ది ఆశించకుండా మా వంతు సేవలు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా మాలో 90% పదవతరగతి నుండి డిగ్రీలు, పీజీలు చేసిన వారు ఉన్నారు. అలాగే మా వైద్య సోదరులు సెయింట్ జాన్ అంబులెన్స్ సంస్థ నుండి ఫస్ట్ ఎయిడ్ హోమ్ నర్సింగ్,రెడ్ క్రాస్ సంస్థ నుండి విలేజ్ హెల్త్ వాలంట్రీ శిక్షణ.

గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే కమ్యూనిటీ పారామెడిక్స్ గా శిక్షణ పొంది ఉన్నారని అన్నారు. అదేవిధంగామాలో చాలా మంది ఏ.ఎన్.ఎమ్, జి.ఎన్.ఎమ్,బిఎస్సీ నర్సింగ్ మరియు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ట్రైనింగ్ లు మరియు పారమెడిల్ కోర్సులు చేసిన వారు ఉన్నారు.ఐదు దశాబ్దాలుగా ఉన్న మా ఆకాంక్షలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నేరవేర్చి స్వచ్ఛ ఆరోగ్య భారతదేశ నిర్మాణం లో భాగస్వామ్యులను చేసి మాకు సామాజిక వైద్య ఆరోగ్య సహాయకులు గా గుర్తింపుని ఇవ్వాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమం లో పెఢరెషన్ రాష్ట్ర కోశాధికారి సత్తార్ రాజశేఖర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సియస్. కుమార్, ఉపాధ్యక్షులు వి.సత్య నారాయణ, యన్.కోటేశ్వరరావు. ప్రచార కార్యదర్శి, పొల్తి ప్రతాప్ రావు,ప్రచార సహయ కార్యదర్శి పదిలం బెన్నబాబు, జాయింట్ సెక్రటరీ షేక్.సిరాజ్, జెకె.రామ్. ఊటపల్లి. గోపి. రాష్ట్ర ప్రాథమిక వైద్య సంఘాల సమాఖ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖలో హైకోర్టు ఏర్పాటు చేయాలంటూ న్యాయవాదుల విధుల బహిష్కరణ



నర్సీపట్నం: విశాఖపట్నంలో హైకోర్టు ఏర్పాటు చేయాలంటూ మంగళవారం నర్సీపట్నంలో నర్సీపట్నం బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఆర్‌వి.సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జేఏసి పిలుపు మేరకు న్యాయవాదులు విధులను బహిష్కరించామన్నారు. విశాఖపట్నంకి హైకోర్టు రావడం వలన చుట్టు పక్కల జిల్లాలు అయినా తూర్పుగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమ గోదావరి జిల్లాలే కాకుండా మిగతా జిల్లాలకు సంబంధించిన కక్షీ దారులకు అనువుగా ఉంటుందన్నారు.

ప్రస్తుతం గుంటూరు జిల్లాలో తాత్కాలికంగా ఏర్పాటు అయిన హైకోర్టులో కనీస వసతులు లేనందున అన్ని వసతులు కలిగిన విశాఖలో పూర్తిస్థాయి హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డివివి.రమణ, కార్యదర్శి సుర్ల కన్నయ్య నాయుడు, కోశాధికారి సూరిబాబు, లైబ్రరీయన్ గోవర్ధనగిరి, మాకిరెడ్డి బుల్లి దొర, దావీదు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## మందుబాబులుకు జైలుశిక్ష

పరవాడ : పరవాడ మండ లములోమద్యంసేవించి పట్టుబడిన 21మందిని అనకా పల్లి కోర్టులో హాజరుపరచగా వారి వద్ద నుండి 17,700రూపాయాలు జరిమాన విధించిందనీ స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ సిఐ బంగారుపాప, పరవాడ ట్రాఫిక్ ఎస్ ఐ కె.రామకృష్ణ తెలిపారు. వీరిలో పి.బోనంగికి చెందిన బండారు వెంకటరావుకి రెండురోజులు జైలుశిక్ష, వెయ్య రూపాయాలు జరిమానా, లాలం వెంకటరమణకు రెండురోజులు జైలుశిక్ష, వెయ్యిరూపాయాలు జరిమానా, కలకత్తాకు చెందిన సంతోష్ కుమార్ కు రెండురోజులు జైలుశిక్ష, వెయ్యిరూపాయాలు జరిమానా విధించిందని సిఐ బంగారుపాప, ఎస్ఐకె. రామకృష్ణ తెలిపారు.

## భూముల ఆన్‌లైన్‌కు రైతులు ఎమ్మెల్యేకు వినతి

మాకవరపాలెం : భూముల ఆన్‌లైన్ కోసం రైతులు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్‌కు విన్నవించారు. మల్లవరం, బయ్యవరంలో గ్రామాల్లో పర్యటించిన ఆయనకు రైతులు తమ ఇబ్బందులను చెప్పుకున్నారు. నాలుగేళ్లుగా తమ భూములు ఆన్‌లైన్ చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం ఉండటం లేదన్నారు. ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆన్‌లైన్ చేసేలా చూడాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే రైతుల ఇబ్బందులను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్యను అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మొదటి పేజీ తరువాయి

## 'దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం సహించం'

సందర్శించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. భారత్ శాంతికాముక దేశమని, జమ్మూ కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని ఆయన స్పష్టం చేశారు. భారత్ ఏ దేశాన్ని ఆక్రమించబోదనీ అయితే దేశ అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకుంటే మాత్రం ఊరుకునేది లేదని ఆయన పేర్కొన్నారు.

ఇక ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్‌కు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలని లాత్వియా అభిప్రాయపడింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భద్రతామండలిలో సంస్కరణలు జరగాలని పేర్కొంది.

## సమన్వయంతో పనిచేశాం.. తీవ్ర నష్టాన్ని నివారించగలిగాం

పేర్కొన్నారు. అయితే వరదల నష్ట నివారణ చర్యల్లో ప్రభుత్వం విఫలమైందని టీడీపీ నాయకులు మాత్రమే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

ఒకవేళ ప్రభుత్వం పట్టించుకోకుంటే గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయేవన్నారు. వరదలు వచ్చిన వారం రోజుల తర్వాత ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ప్రజలు గుర్తుకు వచ్చారా? అని మంత్రి బొత్స ప్రశ్నించారు. ఎటువంటి దోపిడీ, అనవసరపు పబ్లిసిటీ లేకుండా వరద బాధితులని ప్రభుత్వం ఆదుకుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు ఇల్లు మునిగిపోతే మంత్రులు ఆ ప్రాంతంలో వెంటనే పర్యటించారనే ఉక్రోషంతో టీడీపీ నేతలు విమర్శలకు దిగుతున్నారన్నారు. దేవినేని ఉమ ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడటం బాధాకరమన్నారు. సంక్షోభం వస్తే తనకు అనుకూలంగా మార్చుకోవాలన్న కుట్ర చంద్రబాబుదని, సంక్షోభం నుంచి ప్రజలని గట్టెక్కించి ఆదుకోవాలన్న తపన తమ ప్రభుత్వానిదని మంత్రి బొత్స చురకలంటించారు.

అధికారంలో ఉంటే ఒకలా...అధికారంలో లేకపోతే మరోలా మాట్లాడటం చంద్రబాబు అండ్ కో అలవాటు. మీలాంటి రాజకీయ నేతల వల్లే ప్రజల్లో చులకన భావం ఏర్పడుతోంది. ఇప్పటికైనా అసత్యాలు మాని ప్రభుత్వం చేసిన మంచి పనిని గుర్తించండి. విశాఖ పారిశ్రామిక సదస్సులో మీరు ఎవరితో ఒప్పందాలు చేసుకున్నారో తెలియదా ఒక్క పరిశ్రమ అయినా విశాఖకు వచ్చిందా ఏపీని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. గత ప్రభుత్వానికి... మా ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తిస్తున్నారు. చంద్రబాబు ఇంటిపై డ్రోన్ కెమెరా విషయాన్ని వివాదం చెయ్యాల్సిన అవసరం లేదు. డ్రోన్ కెమెరా విషయాన్ని ముందుగా మాజీ సీఎం చంద్రబాబుకి చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన ఇల్లు మునిగిపోతోందనే అధికారులు డ్రోన్ కెమెరా ఉపయోగించారు. కొన్ని జిల్లాలలో వర్షపాతం తక్కువ ఉన్న మాట వాస్తవమే అని మంత్రి బొత్స తెలిపారు.

ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, విఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, మాజీ శాసనసభ్యుడు మళ్ల విజయప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, రొంగలి జగన్నాధం, రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద రెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి రవికుమార్ రెడ్డి, కోస్తాంధ్ర మైనార్టీ అధ్యక్షుడు ఐహెచ్ ఫరూక్, యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ మరియు రాష్ట్ర, నగర, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా చంద్రుని కక్ష్యలోకి చంద్రయాన్-2

విజయవంతంగా పూర్తి చేశాం. చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశపెట్టాల్సిన విన్యాసం ఉదయం 9గంటలకు ప్రారంభమై 30 నిమిషాలు పాటు సాగింది. చంద్రుడి దక్షిణ ధృవం పైకి చేరాలంటే ఓ కచ్చితమైన కక్ష్యలోకి వ్యోమనౌకను చేర్చాల్సి ఉంటుంది. దానికి ఉపగ్రహాన్ని 90 డిగ్రీలు మళ్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం 88 డిగ్రీల ఇంక్లినేషన్‌తో చంద్రయాన్-2 చంద్రుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. ఈ క్రమంలో మరోసారి కక్ష్యను మార్చాల్సి ఉంటుంది. అప్పుడు 90 డిగ్రీల ఇంక్లినేషన్‌కి చేరుకుంటుంది. జులై 22న ప్రయోగించిన తర్వాత ఇప్పటి వరకు మొత్తం 5 విన్యాసాలు చేపట్టాం. అందులో ఆగస్టు 14న చేపట్టిన ట్రాన్స్ ల్యూనార్ ప్రక్రియ అత్యంత కీలకమైనది. ఇప్పటి వరకు చంద్రయాన్-2లోని వ్యవస్థలన్నింటి పనితీరు సజావుగా సాగుతోందని శివన్ మీడియా ద్వారా ప్రజలకు వివరించారు.

ప్రస్తుతం చంద్రుడి కక్ష్యలో చక్కర్లు కొడుతున్న చంద్రయాన్-2 జాబిల్లి ఉపరితలానికి చేరుకునే క్రమంలో చేసే ప్రయోగాలను శివన్ సాంకేతిక అంశాల ఆధారంగా వివరించే ప్రయత్నం చేశారు. మరో నాలుగు విన్యాసాల ద్వారా చంద్రయాన్-2 కక్ష్యలను తగ్గిస్తూ వస్తాం. సెప్టెంబరు 2న ఆర్బిటర్ నుంచి ల్యాండర్ విడిపోతుంది. ల్యాండర్‌లో వ్యవస్థలన్నింటిని సిద్ధం చేసేలా సెప్టెంబరు 3న మూడు సెకన్ల పాటు మరో విన్యాసం చేయాల్సి ఉంటుంది. సెప్టెంబరు 4న మరో 6సెకన్ల పాటు ల్యాండర్‌పై మరో విన్యాసం ఉంటుంది. అక్కడి నుంచి మూడు రోజుల పాటు వ్యవస్థలన్నింటినీ నిశితంగా పరిశీలిస్తాం. ఇక సెప్టెంబరు 7న వేకువజామున 1.40 గంటలకు ల్యాండర్‌లో ప్రొపల్షన్ ప్రారంభమై 1.55 గంటలకు ల్యాండ్ అవుతుంది. అనంతరం రెండు గంటల తర్వాత ల్యాండర్‌లోని ర్యాంప్ చంద్రుడి ఉపరితలాన్ని తాకుతుంది. 3.10 గంటలకు సోలార్ ప్యానెళ్లు తెరచుకుంటాయి. సరిగ్గా 4 గంటల ప్రాంతంలో రోవర్ జాబిల్లి ఉపరితలానికి చేరకుని మిషన్‌ని ప్రారంభిస్తుంది. చంద్రుడి ఆవిర్భావం సహా అక్కడి వాతావరణంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేపడుతుంది అని శివన్ ప్రయోగ వివరాలను వివరించారు. అనంతరం ఆయన విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

## నవయుగ వ్యాజ్యంపై ముగిసిన వాదనలు

న్యాయస్థానం మంగళవారం విచారణ చేపట్టింది. ఈ అంశంపై ఇరువర్గాల తరఫు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. పవర్ ప్రాజెక్టు నిర్మించేందుకు స్థలం చూపించాల్సిన బాధ్యత ఏపీ జెన్‌కోపై ఉందని.. స్థలం చూపించకపోవడం వలనే నిర్మాణం చేపట్టలేకపోయామని నవయుగ తరఫు న్యాయవాది న్యాయస్థానానికి వివరించారు. ఏపీ జెన్‌కోతో ఒప్పందం చేసుకున్నప్పటి నుంచి ఇప్పటి వరకూ నిబంధనలు ఉల్లంఘించ లేదని కోర్టుకు తెలిపారు. 2021 నవంబరు 20 వరకు తమకు కాంట్రాక్టు గడువు ఉందని వివరించారు. కాంట్రాక్టు రద్దు చేస్తూ ఈ ఏడాది ఆగష్టు 14న ఏపీ జెన్‌కో ఛీఫ్ ఇంజినీర్ జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేయాలని న్యాయస్థానానికి విన్నవించారు. ప్రాజెక్టు నిర్మాణంలో తమనే కొనసాగించాలని.. రివర్స్ టెండరింగ్‌ను నిలిపివేసేందుకు ఆదేశాలివ్వాలని ధర్మాసనాన్ని కోరారు. మరోవైపు ప్రభుత్వం తరుపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియలో ఎలాంటి పురోగతి లేదని కోర్టుకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

## ఆర్టీసీ విలీనంపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ

ఆంజనేయరెడ్డి, ఆర్టీసీ ఎండీ సురేంద్రబాబు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మరోవైపు తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం సరఫరా అంశంపై మరో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. మంత్రులు బుగ్గన, వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు, పౌర సరఫరాల శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రభుత్వం వద్ద అన్ని రకాలు కలిపి 15 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉందని అధికారులు వివరించారు. సన్నబియ్యం సరఫరా చేసేందుకు పౌరసరఫరాల శాఖ ఓ సంచిని కూడా రూపొందించిందని.. మూడు కొలతల్లో రూపకల్పన చేసిన ఈ సంచికి దిగువన పచ్చని వరికంకులు, మధ్యలో తెల్లని బియ్యం, పైన నీలి ఆకాశాన్ని ప్రదర్శించేలా డిజైన్ చేసినట్టు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. దీనిపై ముఖ్యమంత్రి జగన్ నుంచి అనుమతి తీసుకుని తయారీని ప్రారంభించనున్నట్టు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది.



భీమునిపట్నం స్థానిక చిన్న బజార్ లో మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా భీమిలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త తెడ్డు రాందాసు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.

## నేడే గోవాడ షుగర్ ఫ్యాక్టరీ
# కార్మిక సంఘం ఎన్నికలు

- రెండు యూనియన్ల మధ్య హోరాహోరీ పోటీ
- సాయంత్రానికి తేలనున్న ఫలితాలు



రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందిన గోవాడ షుగర్ ఫ్యాక్టరీపై ఆధారపడి వేలాధి మంది రైతుల కుటుంబాలతో పాటు, వందలాధి మంది కార్మికులు జీవితాలు ముడిపడి ఉన్నాయి. గతంలో కార్మిక యూనియన్ నాయకులుగా యర్రబోలు వెంకటేశ్వరరావు, పెరిమళ్ల రామ చంద్రరాజు, అల్లం వెంకటరమణ,బోజంకి రాంబాబు, వర్ఘుల శ్రీనివాసరావు, కె.బాస్కర రావు, తాజా మాజీ నాయకులు శరగడం రాము నాయుడు తదితరులు యూనియన్ నాయకు లుగా సేవలు అందించారు.

చోడవరంః గత కొద్ది రోజుల నుండి ఎంతో ఉత్కంఠత రేపుతున్న చోడవరం షుగర్ ఫ్యాక్టరీలో గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు నేడు(బుధవారం) జరగనున్నాయి. జిల్లా కార్మిక సంఘం, సహకార శాఖ అధికారుల పర్యవేక్షణలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఎన్నికలలో 72 మంది పర్మినెంట్ కార్మికులు, 226 మంది ఎన్నెమ్మార్ కార్మికులు, 137 మంది ఓచర్ పేమెంట్ కార్మికులు మొత్తం 435మంది కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించుకుని తమ కష్టాలు తీర్చే నాయకున్ని ఎన్నుకోనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి లెక్కింపు, అనంతరం వెనువెంటనే ఫలితాలు వెలువడుతుండటంతో కార్మికులు ఎంతో ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు.

ఈ సారి షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, సుగర్ వర్కర్సు యూనియన్ నాయకులు కె.బాస్కరరావుల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. గత 20 రోజుల నుంచి ముమ్మర ప్రచారం నిర్వహించిన ఇరు సంఘాల నాయకులు ప్రత్యర్థుల విమర్శలను ఎప్పటి కప్పుడు తిప్పి కొడుతూ గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. అయితే కార్మికుల మద్దతు వారి అండదండలు, ఏ యూనియన్‌కి అనేది మరో కొద్ది గంటలలో తేలనుంది.



మంగళవారం నాడు అరకు వేలి నియోజకవర్గానికి చెందినడుంబ్రిగూడ మండలంలో అరకు వేలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాచిపెంట శాంత కుమారి ఆధ్వర్యంలోభారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయు రాజీవ్ గాంధీ 75 వ జయంతి వేడుకలు జరుపుకొవ మైనది . డుంబ్రిగూడ మండల యువజన కాంగ్రెస్ నాయకుడు వంతల మల్లేశ్వరరావు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శరభ సత్యారావు, కార్యకర్తలు కంబిడి.హరీష్ కుమార్ ప్రశాంత్ కుమార్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 25 సచివాలయ ఉద్యోగాలకు డి.వై.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో నమూనా పరీక్ష

చోడవరంః రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సచివాలయ ఉద్యోగ నియామకాల రాత పరీక్షకు అభ్యర్థులను సన్నద్ధం చేయుటకు భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య(డి.వై.ఎఫ్.ఐ)ఆద్వర్యంలో ఈ నెల 25న నమూనా పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి ఎస్.నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ పేపర్‌ను పోటీ పరీక్షల నిపుణులు, ప్రముఖ విద్యావేత్తలు, ఎం.ఎల్.సి, కె.ఎస్.లక్ష్మణరావు వంటి వారిచే రూపొందించడం జరుగుతుందన్నారు. 25 వ తేదీ మధ్యహ్నం 2 గంటల నుంచి నమూనా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, పరీక్షకు హాజరు కాగోరే అభ్యర్థులు 50 రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. పరీక్షలు అనకాపల్లి, అచ్చుతాపురం, నర్సీపట్నం, చోడవరం మండలాలలో నిర్వహిస్తామని ఏ కేంద్రంలో నైనా పరీక్షకు హాజరుకావచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9347431157 మొబైల్ నెంబరును సంప్రదించాలని కోరారు.

## ఆగష్టు 23న ఆదాయపు పన్ను పింఛనుదారుల పింఛను అదాలత్

విశాఖపట్నం: డాబాగార్డెన్స్, విశాఖపట్నం జోనల్ అకౌంట్స్ ఆఫీసర్, ప్రిన్సిపల్ ఛీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎకౌంట్స్, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్స్, విశాఖపట్నం కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 23న విశాఖపట్నంలో ఆదాయపుపన్ను శాఖ ఫించను అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు చీఫ్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్‌టాక్స్, ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్, విశాఖపట్నం వారు తెలిపారు. విశాఖపట్నంలోని ఆదాయపు పన్ను శాఖ, విశాఖపట్నం జోనల్ అకౌంట్స్ కార్యాలయం పరిధిలోని పింఛనుదారులు తమ సమస్యలను 21 ఆగష్టు, సాయంత్రం 5.00 గంటల వరకు పి.మహేష్ కుమార్, జోనల్ ఎకౌంట్స్ ఆఫీసర్, 6వ అంతస్తు, ఆయకర్ భవన్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020కి తమ ఆర్జీలను పంపించవచ్చు. ఆర్జీలతోపాటు పిపిఓ ఖాతా సంఖ్య, ఆధా...నెంబరు, బ్యాంకు పుస్తకం, ఆఖరి రెండు పేజీలు పంపించాలని విజ్ఞప్తి చేసారు. మరిన్ని వివరాలకు 0891 2713051/2713055 ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరు.

## వీసీ ఆచార్య ప్రసాద రెడ్డికి అభినందనలు
### శుభాకాంక్షలు తెలిపిన ఎంవిజిఆర్ కళాశాల ప్రతినిధులు

విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం పలువురు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంవిజిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వి లక్ష్మీపతి రాజు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ఉదయ్ శంకర్ తదితరులు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

వర్సిటీ వీసీగా నెల రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా వీరు వీసీ ప్రసాదరెడ్డిని అభినందించారు.

వర్సిటీ వీసీగా నెల రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా పలువురు శుభాకాంక్షలు అందజేసారు. విశ్రాంత సిఐ అప్పల రెడ్డి, వర్సిటీ అధికారులు, నగర వాసులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

## డిఫెన్స్‌లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలి



విశాఖ సిటీః దేశరక్షణకు గుండెకాయ లాంటి డిఫెన్స్‌లో 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటీకరణ చేయాలని, బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్ణయం చేసిందని, ఇది దేశ రక్షణకు ముప్పని ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 30 రోజులు కార్మికులు సమ్మె చేస్తున్నారని సమ్మెకు మద్దతుగా మంగళవారం యునైటెడ్ పోర్టు & డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు), విడిఎల్‌బి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పోర్టు మెయిన్ గేటు వద్ద నిరసన కార్యక్రమం జరిపారు.

నాన్‌కోర్ అని పిలువబడే సైనిక వాహనాలు, క్లిష్టమైన మందుగుండు సామాగ్రి, మందుగుండు పెట్టెలు, తుపాకీలు, రైఫిల్స్, ట్యాంకులు వస్తువులు వంటి క్లిష్టమైన సైనిక పరికరాలు తరుయారు చేస్తున్న 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటీకరణ చేయడం సరైంది కాదు. ఈ నిర్ణయం వల్ల 20వేల మంది ఉద్యోగాలు కోల్పోతారు. మందుగుండు పెట్టెలు లేకుండా, బాంబులు లేకుండా మన సైనికులు ఎలా విజయం సాధిస్తారు.

దేశరక్షణగా వున్న డిఫెన్స్‌రంగంలో ప్రధానంగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయడమే దేశభక్తా? మన రక్షణరంగానికి సేవ చేయడంలో ప్రైవేట్‌రంగాన్ని భాగస్వామిగా చేసుకోవడం ఆత్మహత్య మరియు వినాశకరమైనది కాదు మరియు ఇది పూర్తిగా మన జాతీయ ప్రయోజనాలకు హాని కలిగించేది. ప్రజలను మోసగించమని జాతీయవాద నివాదాలు చేస్తూనే కార్పొరేట్లు మరియు కార్పొరేట్ల ప్రభుత్వం మాత్రమే ఇటువంటి వినాశకరమైన జాతీయ వ్యతిరేక చర్యలను తీసుకోగలదు.

ఇది "మేక్ ఇన్ ఇండియా" లేదా "డిజిటల్ ఇండియా" ఇది భారతదేశాన్ని స్వావలంబన లేదా ఆధారపడటం చేస్తున్నదా? అని లేబర్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి యునైటెడ్ పోర్ట్స్&డాక్ ఎంప్లాయీస్ యూనియన్(సిఐటియు) ప్రధానకార్యదర్శి వి.ఎస్.పద్మనాభరాజు, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ కో కన్వీనర్ కె.ఎం.కుమార్‌మంగళం, విడిఎల్‌బి & డాక్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జె.సత్యనారాయణ, సిఐటియు నగర కార్యదర్శి బి.జగన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానంలో
# ఘనంగా శ్రావణలక్ష్మి పూజలు



విశాఖపట్నం: ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు, ఆంధ్రుల ఆరాధ్యదైవం, సౌభాగ్య ప్రధాయిని అయిన విశాఖ నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ లక్ష్మి పూజలు ప్రారంభించి నేటికి 19వ రోజుకు చేరాయి. గత 14 సంవత్సరాలుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ శ్రీ లక్ష్మి పూజలను నిర్వహించుట జరుగుచున్నది. మంగళవారం ఉదయం 8 గం.లకు వేద మంత్రముల మధ్య నాదస్వర సుస్వరాల మధ్య శ్రీ లక్ష్మి పూజలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి వి. రాంబాబు, పర్యవేక్షకులు ఏ. త్రిమూర్తులు, వేదపండితులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్ ఫౌండేషన్ ద్వారా కొనసాగుతున్న స్వచ్ఛభారత్ పక్షోత్సవాలు



విశాఖపట్నం: విశాఖ నగరంలో ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వున్న పొదుపు సంఘాలు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తో కలసి స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నది. 5 వ రోజు నగరంలో పలు చోట్ల 29 వ వార్డు పరిధిలో కొబ్బరితోట, 49 వ వార్డు కాకర్లోవ, 35 వార్డులో శాంతినగర్,కైలసపురం లలో, 14 వ వార్డు అమర్నగర్, 4 వ వార్డు లో కొమ్మాది లో ఉదయము ప్రదర్శన చేసి అనంతరం పొదుపు సంఘాల సమావేశం లో పాంఫ్లెట్స్ పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఆ యా ప్రాంతాల్లో వున్న అశుభ్రమైన, చెత్త వున్న ప్రాంతాలను గుర్తించి ఆయా సభ్యులకు వారి భాద్యత తెలియ జేయడం జరిగింది. తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, తడి చెత్త తో ఎరువులు తయారు చేయడం, కిచెన్ గార్డెన్ పెంపకం, సీజనల్ వ్యాధుల పై అవగాహన పంచడం కోసం ర్యాలీలు నిర్వహించారు. తడి చెత్తతో ఎరువు తాయారు చేయడం పై శిక్షణ ఇచ్చారు. ఆయా ప్రాంతాలలో ఏర్పాటుచేసి కియాస్కు ద్వారా ప్రచారం చేశారు. స్వచ్ఛ రథం ద్వారా మైక్ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాఖ్యలు నుంచి ఆరోగ్య సిబ్బంది మరియు సమాఖ్య నాయకులు, క్లస్టర్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు. ధాన్ పౌండేషన్ పరిధిలో ఉన్న ఐదు సమాఖ్యలలో ప్రతిరోజు ఐదు చోట్ల ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సమాఖ్య సిబ్బంది భారతి, ఈశ్వరి, దివ్య, సుజాత,దేవి,గోవిందమ్మ, తులసి, అరుణ, యశోద, అన్నపూర్ణ, విజయ, భాగ్యలక్ష్మి, దేవి, జ్యోతి మొదలైన వారు నాయకత్వం వహించారు.

## పీజీ ప్రవేశాలు ప్రారంభం
### విద్యార్థులను అభినందించిన అకడమిక్ డీన్ కె.వెంకట రావు



విశాఖపట్నం: పీజీ కోర్సుల్లో ప్రవేశాల కౌన్సెలింగ్ మంగళవారం ప్రారంభమైంది. గేట్, జీ పాట్, ఏపిపిజిఇసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఏయూలో కౌన్సెలింగ్ నిర్వహించారు. మంగళవారం ఉదయం ఏయూ ఇంచార్జి రిజిస్ట్రార్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు కౌన్సెలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులకు కౌన్సెలింగ్ పత్రాలను అందించారు. కార్యక్రమంలో కేంద్రం సమన్వయకర్త ఆచార్య కూడ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటిన్లు వెంటనే తెరవాలి
### దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: స్థానిక 21వార్డ్ మహారాణిపేట, సాలిపేట ఏరియా లో మంగళవారం మధ్యాహ్నం 12గంలకు కింగ్ జార్జ్ హాస్పిటల్ పక్కన ఉన్న అన్నా క్యాంటీన్ నందు రూ.5/- లకే సుమారుగా 430మందికి పైగా భోజనాలు ఏర్పాటుచేయటం జరిగింది. ఇది 4వ రోజు కొనసాగించిటమ్ జరిగింది. నూతన ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం ఆగస్టు నెల ఒకటవ తేది నుండి అన్నా క్యాంటీన్ లో భోజనాలు నిలిపివేశారు. తక్షణమే అన్నా క్యాంటీన్లు తెరిచి పేదవారి కడుపుకోత తీర్చాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. మరల అన్నా క్యాంటీన్ తెరిచేంత్వరకు తన సొంత నిధులతో ప్రతీ పేదవాని ఆకలి తీర్చేందుకు రూ.5/- లకే మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు పేదల పాలిట పెన్నిధి వాసుపల్లి గణేష్ కుమార్ గారు తెలియజేసారు.

# ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం



శ్రీకాకుళం: ఉచిత వైద్య శిబిరాలు నిరుపేదల పాలిట వరం లాంటివని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎం .వి.పద్మావతి అన్నారు. ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత పిలుపు మేరకు నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా ఐదో రోజు మంగళవారం పట్టణంలో సరంగడోలవీధి లో జెమ్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో రాష్ట్ర చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెండ్ తైక్వాండో శ్రీను ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు . ఈ శిబిరాన్ని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎం వి.పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరం లో మారుమూల ప్రాంతంలో ఉచితంగా వైద్యం అందించడం చాలా అదృష్టమని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె సుచించారు. ప్రస్తుతం వైద్యం ఖరీదైన సమయంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు అత్యాధునిక వైద్య సేవలందించేందుకు చిరంజీవి అభిమానులు ఈరోజు ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలన్నారు. అనంతరం జెమ్స్ హాస్పిటల్స్ వైద్యులు గుండె, కిడ్నీ, మధుమేహం, బీపీ, న్యూరో, గ్యాస్ట్రో, ఆర్థోపెడిక్,

### మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎం .వి.పద్మావతి, మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

పిడియాట్రిక్ వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు . ఈ వైద్య శిబిరంలో దాదాపు 300 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ హాస్పిటల్ పిఆర్ఓ ఆబోతుల రామ్మోహన్ , జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు వైశ్యరాజు మోహన్ ,రామ్ చరణ్ యువత అధ్యక్షుడు తైక్వాండో గౌతం , నాని చరనిజం , హరీష్ ,రాజేష్ . అల్లు అర్జున్ ఫ్యాన్స్ అద్యక్షుడు పుక్కల నవీన్ ,తాలాడ శేఖర్ , అల్లు ఉదయ్ ,భాను బన్నీ , అనిల్,సిద్దు, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ , కిరణ్ , మౌళి , అలాగే అభిమానులు నాని, వడ్డీ శ్రీను,సీర రాజు, పెయ్యల చంటి, పండు తదితరులు పాల్గొన్నారు .

## కోరిన కోర్కెలు తీర్చే తల్లి మరిడిమాంబ అమ్మవారు

విశాఖ సిటీ: తన అభివృద్ధిలో మరిడిమాంబ అమ్మవారి ఆశీస్సులు ఎంతగానో ఉన్నాయని చిన్న వాల్తేర్ లోని రజక వీధికి చెందిన ప్రముఖ సోషల్ వర్కర్ గంటా అప్పారావు, రామ లక్ష్మి దంపతులు పేర్కొన్నారు. మరిడిమాంబ ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న గంటా అప్పారావు దంపతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి యేటా క్రమంతప్పకుండా అమ్మవారి దర్శనం చేసుకుంటున్నామన్నారు. ఉత్సవాలకు తమవంతు ఆర్థిక సహాయాన్ని కూడా అందించామన్నారు. జివిఎంసి, 18వ వార్డు ప్రాంతంలోని వివిధ ఉత్సవాలకు, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆరెంజ్ వీల్స్ సంస్థ ద్వారా తనవంతు ఆర్థిక సహాయాన్ని చేయుటకు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నామన్నారు. గ్రామదేవతల ఆశీర్వాదాలు వల్లనే అన్ని గ్రామాలు సుఖసంతోషాలతో విరాజిల్లుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికి దైవచింతన కలిగినప్పుడే మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. నిర్మలమైన మనస్సు పొందాలంటే ప్రతి ఒక్కరు తమ తమ దేవుళ్ళను పూజించి స్మరించుకోవాలన్నారు. మతాలు వేరైనా నా వాటి సారాంశం అంతా ప్రజా సంక్షేమం నిస్వార్థ సేవ లే పరమార్థం అని గంటా అప్పారావు, రామ లక్ష్మి దంపతులు పేర్కొన్నారు

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

FINANCE
(with A/c Pay)
JK
Govt. Reg. No. 136/2009
96665 47338

# గ్రామవాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత



సింహాచలం: గ్రేటర్ విశాఖ 72వ వార్డులో గ్రామ వాలంటీర్లకు అపార్టుమెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు ఉన్న ప్రాంతాల్లో 50 కుటుంబాలకు ఒకరు చొప్పున వార్డు వైసిపి వార్డు అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు లిస్ట్ అందజేసారు. లిస్ట్ అందుకున్న ప్రతి వాలంటీర్ నియమ నిబంధనల ప్రకారం సర్వే రిపోర్టు తయారుచేసి అందజేయాలి. గ్రామ వాలంటీర్లు గా మొత్తం 205 మంది దరఖాస్తు చేయగా అందులో 149 మంది ఎంపికయ్యారు. ఎంపికయినవారికి మంగళవారం వైసీపీ వార్డు అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, కార్యకర్తలు కర్రి సత్తిబాబు, గంట్ల కిరణ్, ఎర్ర వరం బాబు, రచ్చ ఆనంద్ వర్మ, దాసరి కనకరాజు తదితరులు వాలంటీర్లకు గుర్తింపు కార్డులను అంద జేశారు. అనంతరం వార్డు అధ్యక్షులు మాట్లాడుతూ కులాలకు, మతా లకు, రాజకీయాలకు అతీతంగా పక్షపాతం చూపకుండా వాలంటీర్లు ప్రజలకు సేవలందించాలని సూచించారు. అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు, ఇళ్ళస్థలాలు, నవరత్నాలవంటి పథకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.

# ప్రిన్సిపాల్‌ను విచారించిన ఆర్ఎఓ

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గం లోని నవోదయ విద్యాలయం లో విశ్రాంత ఉద్యోగిని టి సలోమి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రిన్సిపాల్ అనురాధ ను ప్రాంతీయ పరిపాలన అధికారి, నవోదయ చైర్మన్ శివరాజ్ మీనా మంగళవారం విచారించారు. స్థానిక మెట్ట కూరు లో గల జవహర్ నవోదయ విద్యాలయంలో స్టోర్ కీపర్ గా పనిచేసి ఏప్రిల్ నెలలో రిటైర్మెంట్ పొంది. అప్పటినుండి తనకు విధ్యాలయ సమితి అందించవలసిన బెనిఫిట్స్ ను అందించాలని ప్రిన్సిపాల్ అనూరాధను కోరినప్పటికీ. స్థానిక నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ అనురాధ బెనిఫిట్ అందకుండా పలు అడ్డంకులను కలుగచేస్తూ చేస్తున్నారని ఇటువంటి వైను మరి ఎక్కడ ఉండదని ఏ నవోదయ విద్యాలయం లోని ఇటువంటి వైనం ఉండదని ఇంత నిరంకు శత్వం గా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ తీరుపై సదరు అధికారి వారు విచారించి తమకు బెనిఫిట్ అందేలా న్యాయం చేయాలని కోరడంతో ఈ మేరకు పరిపాలన అధికారి కార్యాలయంలో ఆర్ ఏ ఓ ప్రిన్సిపాల్ ను విచారించారు తక్షణమే విశ్రాంత ఉద్యోగికి అందించవలసిన బెనిఫిట్స్ అందెల చర్యలు తీసుకోవాలని ఆది ఆదేశించినట్లు తెలిసింది.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి





యానాం : భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్థానిక పెర్రి రోడ్ లోగల భారతరత్న రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహాలకు పరిపాలనాధికారి శివరాజ్ మీనా పూలమాలలు వేసి నివాళి అర్పించారు అదేవిధంగా ఎస్పీ రచన సింగ్, మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ,కాళ్ల సత్యనారాయణ, గూటం రాంబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గం లోని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు

స్థానిక పేర్రి రోడ్డులో గల రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహాల కి మాజీ మున్సిపల్ చైర్మన్ గేట్ల చంద్రరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మాజేటి సత్య భాస్కర్, పంపన నాగేశ్వరావు, మట్టపర్తి సుబ్బారావు, ఎల్పి రామకృష్ణ, మల్లాడి విష్ణు, శేరు కృష్ణ, రక్షా ఆంజనేయులు, ఇస్మాయిల్, మోకా బుజ్జి, మొలగజ్జేల ఆనందరావు, తలాటం ప్రకాస్ రావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రమాదవశాత్తు మూడు దుకాణాలు దగ్ధం

## పేరు మార్పు

ఇందు మూలముగా అందరికీ తెలియచేయునది ఏమనగా కర్లపూడి చిన్నపాప (పాత పేరు) అను నేను, డోర్ నెం. 52-1-5, భూలోకమాత కోవెల పక్కన, పాత రేసపువానిపాలెం, పి&టి కాలనీ, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం-530013, ఆంధ్రప్రదేశ్. ఇప్పటి నుండి తాళ్లూరి విజయరేఖ, (Talluri Vijaya Rekha) (కొత్తపేరు) W/o. తాళ్లూరి రామచంద్ర రావుగా నా పేరు మార్పు చేసుకోవడమైనది.



మాకవరపాలెం : ప్రమాదవశాత్తు గ్యాస్ స్టౌవ్ నుంచి మంటలు వ్యాపించి మూడు దుకాణాలు అగ్నికి ఆహుత య్యాయి. వివరాల్లోకి వెళితే మంగళవారం మాకవరపాలెం సంత కావడంతో మాకవరపాలెం మెయిన్ రోడ్డుపై పలు చిల్లర దుకాణాలు ఏర్పాటు చేస్తుంటారు. ఈ నేపధ్యంలో రోడ్డుకు ఆనుకొని ఒక చిల్లర దుకాణం వద్ద నుంచి అకస్మాత్తుగా గ్యాస్ స్టౌవ్ నుంచి మంటలు వ్యాపించడంతో పక్కనే ఉన్న ఒక పాన్ షాపు, రెండు బార్‌బర్ షాపులకు మంటలు వ్యాపిం చాయి. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగక పోయినప్పటికీ ఆస్తి నష్టం సంభవించింది.

# దోమల నివారణకు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి

## గవరవరం పి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ దమయంతి దేవి



నంబారువానిపాలెంలో ఇండ్లలో దోమల నివారణ మందు పిచికారి చేయిస్తున్న వైద్య సిబ్బంది

చోడవరం : వర్షాకాలంలో దోమలు విస్తరించకుండా వాటి నివారణకు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైధ్యాధికారిణి డాక్టర్ దమయంతీదేవి అన్నారు. ప్రపంచ దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గంధవరం గ్రామ పంచాయతీ శివారు నంబారువాని పాలెంలో మంగళవారం దోమల నివారణ జాగ్రత్త లపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి లోపల, బయట పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే తెల్లవారు జాము, సాయంత్రం పొద్దుపోతున్న సమయాలలో ఇళ్లలోకి దోమలు చొరబడకుండా కిటికీలు మూసి ఉంచాలని సూచించారు. దోమ తెరలు, మస్కిట్ కోయిల్స్ వాడాలన్నారు. వర్షాకాలంలో జ్వరాల బారిన పడితే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో తగిన వైద్య పరీక్షలు చేయించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇండ్లలో సైఫ్రోలిన్ స్ప్రెయింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చోడవరం సబ్ యూనిట్ అధికారి హెచ్.ఎస్.నాగేశ్వర రావు, గవరవరం ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల రాత పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## ఐటీడీఏ పిఓ డి.కె.బాలాజీ ఆదేశం



గ్రామ సచివాలయం, కార్యదర్శిల పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డికె బాలాజీ

ఆనంతగిరి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పంచా యతీ కార్యదర్శుల రాత పరీక్ష కు కట్టు దిట్ట మైన ఏర్పాట్లు చేయాలని సమీ కృత గిరిణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి డి. కె. బాలాజీ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో పర్యటించి స్థానిక జూనియర్ కళాశాల, పోలీస్ స్టేషన్ లను సందర్శించారు.

# అవంతీ కళాశాలలో 'ఎవరు' సినిమా టీం



భీమునిపట్నం : తగరపువలస అవంతీ కళాశాలలో ఎవరు సినిమా టీం రావడం తో విద్యార్థులు ఎంతో ఆనందంగా ఆడిపాడారు ఈ కార్యక్రమంలో హీరో అడవి రమేష్ ,హీరోయిన్ రెజీనా,డైరెక్టర్ వెంకట్ రామ్ జీ పాలుగున్నారు.సినిమా ప్రామోషన్ లో బాగంగా వీరు కాలేజ్ లో విద్యార్థులతో సినిమా గురించి సినిమా గురించి ముచ్చ టించారు. హీరోయిన్ రెజీనా మాట్లాడుతూ వైజాగ్ అంటే ఎంతో ఇష్టం మని చాలా సార్లు వైజాగ్ లో చాలా కార్యక్రమాల్లో పాల్గొన్నానని అన్నారు. అదేవిదంగా అందరూ సినిమా చూసి ఆశీర్వదించాలని అన్నారు. చిరంజీవి పాటకు హీరో, హీరోయిన్‌లు డాన్స్ వేశారు. హీరో మాట్లాడుతూ వుండగా విద్యార్థులు కేరింతలు కొట్టారు. డైరెక్టర్ వెంకట్ రామ్ జీ మాట్లాడుతూ మాకు స్వాగతం తెలిపిన అవంతీ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎన్.వి. గణేష్, డైరెక్టర్ హెచ్ఆర్‌లు ఎస్.వి రాఘవరావు, రమేష్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుంది

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గండి సన్నిబాబు



సబ్బవరం : కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి సన్నిబాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మూడు రోడ్ల కూడలిలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గండి సన్నిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. గతంలో చేసిన తప్పిదాల వల్ల కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించలేదన్నారు. ఏనాటికైనా కాంగ్రెస్ పుంజుకుంటుందని ఆశా భావం వ్యక్తం చేసారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ పేదల పాలిట ఆశాజ్యోతి అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనుకూలంగా పరిపా లించిందని, ఇప్పటికీ కాంగ్రెస్ వాదులు ఇకా ఉన్నారన్నారు. రాష్ట్ర విభజన వలన కాంగ్రెస్ కనుమరుగైందన్నారు. మరలా కాంగ్రెస్ పుంజు కుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.564/2018**

**Between:**
Canara Bank, SME Branch,
Visakhapatnam, rep. by its Branch Manager ...Plaintiff
**And**
M/s. Sai Balaji Traders,
Rep. by its Proprietor Sri. Nelli Balaji & 2 others ...Defendants

**SUMMONS**

To,
**Defendant No.3:**
Sri. B.V.L.S Prasada Rao,
S/o. Suryanarayana,
Residing at D.No. 44-52-4/3, Type-I, Block 37/108,
Port Quarters, Saligramapuram, Visakhapatnam-530024.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **26-08-2019** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **26-08-2019 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**

**B.RAMA DEVI**
**Advocate**
**Visakhapatnam**
**Cell : 8885896699**

**IN THE HON'BLE COURT OF THE 2nd ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**I.A.1155/18 IN OS.1179/2018**
**Between:**
**Gundasu Madhunaidu ...Petitioner**
**And**
**Durga Nageswara Rao ...Respondent**
**To**
**Durga Nageswara Rao,**
**S/o.Late Venkata Satyanarayana Murthy, Hindu,**
**Aged about 52 years, Business, R/o.Gupta Street,**
**D.no.15-11-21, Bheemunipatnam,**
**Visakhapatnam District.**

**NOTICE**

The petitioner filed a suit against you for specific performance and filed a petition along with suit not to alienate the petition schedule property to the 3rd parties and the matter is posted to **09-09-2019** for your appearance hence please take notice and appear before the Hon'ble 2nd Addl Senior Civil judge's Court, Visakhapatnam at **10.30 a.m,** if you fail to appear either in person or through advocate the matter will be decided against you by the Honourable Court.,

**By order of the Court.**

**Sri.N.Ravi Kumar**
**Advocate**
**Bheemunipatnam.**
**Visakhapatnam Dist.**
**Mobile No.9963817557**

**IN THE HON'BLE COURT OF THE 2nd ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**OS.1179/2018**
**Between:**
**Gundasu Madhunaidu ...Plaintiff**
**And**
**Durga Nageswara Rao ...Defendant**
**To**
**Durga Nageswara Rao,**
**S/o.Late Venkata Satyanarayana Murthy, Hindu,**
**Aged about 52 years, Business, R/o.Gupta Street,**
**D.no.15-11-21, Bheemunipatnam,**
**Visakhapatnam District.**

**NOTICE**

The Plaintiff filed a suit against you for specific performance and the matter is posted to **09-09-2019** for your appearance hence please take notice and appear before the Hon'ble 2nd Addl Senior Civil judge's Court, Visakhapatnam at **10.30 a.m,** if you fail to appear either in person or through advocate the matter will be decided against you by the Honourable Court.,

**By order of the Court.**

**Sri.N.Ravi Kumar**
**Advocate**
**Bheemunipatnam.**
**Visakhapatnam Dist.**
**Mobile No.9963817557**

# సింహాచలంలో దోమల నివారణ దినోత్సవం

సింహాచలం: గ్రేటర్ విశాఖ 72వ వార్డు సింహాచలంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవంను జివిఎంసి సిబ్బంది నిర్వహించారు. దోమల బెడద నగరంలో, రాష్ట్రంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆగస్టు 20న ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాణాంతక వ్యాధులకు మూల కారణం దోమలు. చూడడానికి చిన్నదే అయినా.. దానివల్ల కలిగే నష్టం మాటల్లో చెప్పలేనిది. సాధారణ నుంచి విష జ్వరాల వరకూ రోగాలన్నింటినీ అవలీలగా వ్యాప్తి చేసే మహాచెడ్డ గుణం దాని సొంతం. అందుకే పరిసరాల పరిశుభ్రత పాటించి, . ముఖ్యంగా జూన్ ప్రారంభం నుంచి అక్టోబరు వరకు మలేరియా వ్యాప్తి అధికంగా ఉంటుంది. ఆడ ఎనాఫిలస్ దోమ కుట్టడం వల్ల ఈ వ్యాధి ప్రబలుతుంది. ఈ విషయాన్ని రోనాల్డ్ రోస్ 1987లో ఇదే రోజున కనుగొన్నారు. అయితే ఈ దోమ కుట్టిన 10 నుంచి 14 రోజుల వ్యవధిలో మలేరియా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. వెంటనే దగ్గరలో మలేరియా వ్యాధి కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ 6వ జోన్ ఏఎంఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ లక్ష్మీ తులసి అప్పారావు 72వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ శివ స్వామి పాల్గొన్నారు.

# బాలసదనం హాస్టల్‌ను తక్షణమే తెరిపించాలి



అమలాపురం : అమలాపురం సూర్యనగర్‌లో గల స్త్రీ మరియు శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న బాలసదనం హాస్టల్‌ను అంబేడ్కర్ సేవాసమితి అధ్యక్షులు చీకురుమెల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సందర్శించారు. విద్యార్థినిలకు మెనూ ప్రకారం ఆహారం అందించడంలేదనే నెపంతో మేట్రిన్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చి, హాస్టల్‌ను మూసివేసి, తలుపులకు తాళాలు వేసి పిల్లలను రాజమహేంద్రవరంలోని బాలసదనం హాస్టల్‌కు తరలించి సిబ్బందిని కూడా ఆ హాస్టల్‌కు బదిలీచేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో 60 మంది చదువుకునే వారని, అనాథ ఆడపిల్లలకు ఆసరాగా వున్న హాస్టల్‌ను ఎన్నో సంవత్సరాలుగా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టల్‌ను మూసివేయడం సమంజసం కాదని వెంటనే తెరవాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో శాసనసభపక్ష సభ్యులు వచ్చి హాస్టల్ నిర్వహణ మరియు వారికి కావాల్సిన అవసరాలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగిందని మరలా ఇప్పుడున్న కలెక్టర్ బాలసదనం సూపర్ వైజర్లకు మీటింగ్ పెట్టి ఏఏ వసతులు కావాలో ఎస్టిమేషన్ ఇవ్వాలని కోరి హాస్టల్‌ను మూసివేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తక్షణం హాస్టల్‌ను తెరవకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ హాస్టల్ మూసివేసిన సంఘటనపై సి.ఎం. వైఎస్. జగన్మోహన్ రెడ్డికి, శిశు సంక్షేమశాఖామంత్రి తానేటి వనిత, కలెక్టర్‌కు వినతి పత్రాలు పంపించడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్య క్రమంలో అంబేడ్కర్ సేవాసమితి సభ్యులు సంసాని వెంకటరత్న కుమార్, జంగా రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బాలాజీకి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం సమర్పణ




అనంతగిరి మండలకేంద్రంలో జూనియర్ కళాశాలలో సమస్యల పరిష్కారం కొరకు పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డికె బాలాజీ, వినతి పత్రం ఇస్తున్న యస్ఎఫ్ఐ నాయకులు

అనంతగిరి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యల పరిష్కారం కొరకు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డీకే బాలాజీకి ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యల పరిష్కారం కాకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డి.కె. బాలాజీ, దృష్టికి తీసుకెళ్లారు కళాశాలలో తరగతి గదులు సరిపోవడం లేదని ఉన్నవి కూడా ఇరు కిరుకుగా ఉండడంతో ఇబ్బంది పడుతున్నామని వారు పాడేరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డీకే బాలాజీ, కు తెలిపారు హాస్టల్లో వసతులు కల్పించాలని. మరుగుదొడ్లు లేక విద్యార్థినులు అనేక అవస్థలు పడుతున్నామని వాయు వాపోయారు లైబ్రరీ నిర్మించాలని భోజనశాల ఏర్పాటు చేయాలని కళాశాల కు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రం అనంతగిరి లోనే ఉంచాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమస్య అధికంగా ఉండటం వలన విద్యార్థులు చదువు పై ద ృష్టిసారించి లేక పోతున్నారని అన్నారు.

తక్షణమే సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు ఇందుకు స్పందించిన ఆయన సమస్యలను ఇంటర్ బోర్డు దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు ఈ. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాబురావు, వంశీ మోహన్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు




రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ 75వ జన్మదిన వేడుకలు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నంగిన వెంకటరమణ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. రామారావు పేటలో రాజీవ్‌గాంధీ చిత్ర ాపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పిసిసి రాష్ట్ర కార్యదర్శి మీసాల సుబ్బన్న మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని, భారతదేశ భవిష్యత్ యువత భుజస్కంధాలపై ఉందన్నారు. అందుకు గాను 21 సంవత్సరాల ఓటింగ్ వయోపరిమితికి 18 సంవత్సరాలకు కుదించిన యువత చేతిలో పెట్టారన్నారు. మహిళలు దేశ రాజకీయాల్లో క్రియాశీలకంగా కావాలని స్థానిక సంస్థలన్నింటిలోని వారికి 50 శాతం రిజర్వేషన్ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# అరకు కేంద్రంగా గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

భీమునిపట్నం : అరకు కేంద్రంగా గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి స్టూడెంట్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రాజేటి బసవక ృష్ణమూర్తి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విభజన చట్టం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్టానికి కేటాయించిన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని సాలూరు లో ఏర్పాటు చేయబోతున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో జిల్లాగా అభివృద్ధి చెందబోయే అరకు కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక ప్రజలంతా ముక్తకంఠంతో అరకులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారని, ఇక్కడి నేతల నిర్లక్ష్యం కారణంగా సాలూరులో ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని, గత ప్రభుత్వం ఎస్.కోట మండలంలో రెల్లి గ్రామంలో విశ్వవిద్యాలయ ఏర్పాటుకు ప్రతిపాదించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు పాదయాత్రలో భాగంగా విశాఖ వచ్చిన నేపథ్యంలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని అరకు కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారనే విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామని అన్నారు. ఇటీవల యూనివర్సిటీ ప్రాథమిక నిర్మాణ పనుల కోసం, పూర్తి నిర్మాణ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు 950 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న తరుణంలో గిరిజనులకు వాణిజ్య కేంద్రంగా, భవిష్యత్తులోఒక కొత్త జిల్లాగా రూపుదిద్దుకోనున్నఅరుకు కేంద్రంగా ఈ గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి చెప్పినట్లు తెలిపారు. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందిచకపోవడం భాధాకరమని, మాట తప్పని నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పై నమ్మకముందని గిరిజన విశ్వవిద్యాలయం అరకులో ఏర్పాటయ్యే వరకు స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ తరపున ఉధ్యమిస్తామని బసవ క ృష్ణ మూర్తి తెలిపారు.

# 23న శ్రీకృష్ణ జయంతి మహోత్సవం




సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక శ్రీ కృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జయంతి మహోత్సవం ఈ నెల 22వ తేదీ గురువారం నుండి 23వ తేదీ శుక్రవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించబడునని శ్రీ కృష్ణ ఆలయ కమిటీ నిర్వాహకులు విలేకర్లకు మంగళవారం తెలిపారు. శ్రావణ బహుళ సప్తమి గురువారం నుండి శుక్రవారం వరకు శ్రీకృష్ణ జయంతి మహోత్సవంలు నిర్వహించబడును. 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు కలశప్రతిష్ట జరుగును. రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. 23వ తేదీ శుక్రవారం ఉదయం 5 గంటల నుండి స్వామికి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గోపూజ, కార్యక్రమాలు జరుగునని మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్న సమారాధన జరుగునని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఒకటవ సంవత్సరం నుండి 12 వ సంవత్సరం పిల్లలకు శ్రీకృష్ణ వేషధారణ పోటీలు జరుగునని తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వబడునని తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఉట్ల సంబరం జరుగునని తెలిపారు. రాత్రి 8 గంటలకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. కావున భక్తులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని ఆలయ కమిటీ వారు కోరారు.

# సంక్షేమ పథకాలు అందించే బాధ్యత గ్రామవాలంటీర్లదే

## బిసిసెల్ అధ్యక్షులు కొటాన రాము



సబ్బవరం : సంక్షేమ పథకాలు అందించే బాధ్యత గ్రామ వాలంటీర్లదేనని జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పేర్కొన్నారు. మండలంలో ఆదిరెడ్డి పాలెం గ్రామంలో ఎంపికైన గ్రామ వాలంటీర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పాల్గొని గ్రామానికి 5గురు వాలంటీర్లకు ఆయన చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అందించే బాధ్యత గ్రామ వాలంటీర్లదేనన్నారు. పార్టీలకు అతీ తంగా కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించాలని వాలంటర్లీను కోరారు. పథకాలు అందించినప్పుడే వైసిపి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. అలాగే గ్రామంలో రేషన్ కార్డు లేకపోయినా, పింఛన్ వృద్దులకు లేకపోయినా, వితంతు పింఛను, వికలాంగు పింఛను, అందక పోయినా బాధ్యత వాలంటీర్లు తీసుకోవాలని కోరారు. ఇల్లు లేని వారికి లేక పోయిన దరఖాస్తు ద్వారా ప్రభుత్వానికి చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కొటాన కోటయ్య, బైలపూడి దేముడుబాబు, ఫణీంద్ర, బండారు సింహా చలం, కొటాన కృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ వేలములు ద్వారా అప్పన్న ఖజానాకు రూ.1.48 కోట్లు ఆదాయం



సింహాచలం : సింహాద్రినాదునికి మంగళ వారం విజయరామ సత్రంలో జరిగిన బహిరంగ వేలంలో సింహాద్రి నాధుని ఖజానాలో రూ.1,48,98000 కోట్లు ఆదాయం వచ్చింది. కార్య నిర్వాహణా ధికారి వెంకటేశ్వరరావు ఆదేశాలమేరకు సహాయ కార్య నిర్వాహణా ధికారులు రాఘవ కుమార్, ఆనంద్ కుమార్, ఎర్నిమాంబ ఆలయం కార్య నిర్వాహణాధికారి శర్మ, పర్యవేక్షకులు గోపినాథ్, బంగారు నాయుడు, సీనియర్ గుమస్తా రాజ్యలక్ష్మి తదితరుల సమక్షంలో మంగళవారం విజయరామ సత్రంలో జరిగిన బహి రంగ వేలంలో సుమారుగా 50 మంది పాటదారులు పాల్గొన్నారు. కొబ్బరికాయలు అమ్ముటకు సంవత్సరానికి రూ.95,00,000/-లు, సెల్ ఫోన్లు భద్రపరుచు కొనుటకు రూ. 51,60,000/- లు. వరాహపుష్కారిణి వద్ద కొబ్బరి చెట్లు ఫల సాయం సంవత్సర కాలానికి రూ. 32,000/-. ఖాళీ నూనె, నెయ్యి డబ్బాలు తీసుకుని పోవుటకు డబ్బా ఒక్కంటికి రూ.19/-లు, జీడిపప్పు డబ్బా ఒక్కంటికి రూ.10/-లు బహిరంగవేలం జరిగింది. హెచ్చుపాట పాడిన వారు బహిరంగవేలం తేదీ నుండి వారం రోజుల్లో పాట పాడిన మొత్తంలో 1/3వంతు మొత్తాన్ని చెల్లించాలి. అదేవిదంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మిగిలిన బకాయిని దేవస్థానం వారు అప్పగింత పత్రం అందించే సమయంలో సగం మొత్తంను, మిగిలిన సగబాగ మొత్తం ఆరు నెలల్లో బకాయి చెల్లించాలి అని సహాయ కార్యనిర్వాహణాధికారి హెచ్చుపాట దారునికి వివరించారు. ఇది ఇలా ఉండగా కొందరు పాటదారులు, ఉద్యోగస్తులు, స్థానికులు కార్యనిర్వాహణాధికారి వారిని మేము కోరుకునేది ఏంటంటే దయచేసి ఒక్కసారి ప్రత్యక్షంగా లీజులకు సంబందిచిన పుస్తాకాలను, రశీదులను క్షుణ్ణంగా పరిసిలిస్తే అధిక మొత్తంలో అవకతవకలు బయటపడే అవకాశం ఉందని అంటున్నారు.

అలా చేస్తే అటు దేవుని ఆదాయానికే కాకుండా, పాటదారులకు, భక్తులకు చాలా న్యాయం చేసేవారౌతారంటున్నారు. బహిరంగ వేలం డిఇ మల్లీశ్వరరావు, సూపరిండెంట్ బంగారునాయుడు, నగర దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం నుండి కురుపాం మార్కెట్ ఇఓ రాజు, సింహాచలం దేవస్థానం సీనియర్ గుమస్తా రాజ్యలక్ష్మి, నరసింగరావు, నిద్దం నాయుడు, పాదాలు తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

### పశువులకు జబ్బులు రాకుండా

# వ్యాక్సిన్ వేసుకోవాలి : పశువైద్యాధికారి అనిల్



విధిగా ప్రతి రైతు తమవద్ద ఉన్న పశువులకు, మేకలకు, గొర్రెలకు వ్యాక్సిన్ వేయించుకోవాలి - అనంతగిరి పశువైద్య అధికారి అనిల్

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో ఎగువశోభ పంచాయతీ కమలాపురం, జామ్‌గూడాలో మంగళవారం ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వ్యాధులు వ్యాపించకుండా ముందు జాగ్రత్తగా వ్యాక్సినేషన్ తప్పనిసరిగా ప్రతి గ్రామంలో కూడా పశువులకు వేక్షన్ వేయించుకోవాలని పశువా పశు కేంద్రం పరిధిలోగల పశువులకు మేకలకు గొర్రెలకు పశు కేంద్రము వద్ద నమోదు చేయించుకుని ఆయా గ్రామాల్లో వ్యాక్సిన్ వేయించాలని ప్రతి వ్యక్తి రైతు దగ్గర ప్రతి రైతు వద్ద ఉన్న పశువులు మేకలు గొర్రె లకు కు వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు ఈకార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కే శ్రీనివాస రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హోంగార్డు మృతి



చీపురుపల్లి సింహాచలం(ఫైల్)

చోడవరం : మండలంలోని పి.ఎస్.పేట గ్రామానికి చెందిన హోంగార్డు చీపురుపల్లి సింహాచలం నాయుడు (45) మంగళవారం తెల్లవారు జామున మృతి చెందారు. బుచ్చియ్యపేట మండలం పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా పనిచేస్తున్న సింహాచలం నాయుడు చోడవరంలో బ్లూకోట్సుగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి విధి నిర్వహణలో ఉండగా తెల్లవారు జామున పాత బస్టాండ్ సమీపంలోని ఓ వైన్ షాపు సమీపంలో మృతి చెంది ఉన్నాడు. గుండె పోటుతో మృతి చెందాడా లేదా, మితి మీరిన మద్యం సేవించి మృతి చెందాడా, ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనేది తెలి యాల్సి ఉంది. చోడవరం మహిళా ఎస్.ఐ, టి.దివ్య మృతిని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టు మార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాగా మృతుని భార్య చెల్లయ్యమ్మ అంకు పాలెం, శ్రీ రామపట్నం గ్రామాలలో రెండవ ఏఎన్ఎం.గా విధులు నిర్వహిస్తుండగా వారికి కుమార్తె నీలిమ, నవదీప్ అనే కుమారుడు ఉన్నారు.

### ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా

# ఎంజిఎం హైస్కూల్‌లో ఎగ్జిబిషన్ ఏర్పాటు

విశాఖపట్నం: మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవంగా ప్రపంచ ఆరోగ్యసంస్థ నిర్ణయించింది. సర్ రోనాల్డ్‌రాస్ అను బ్రిటీష్ శాస్త్రవేత్త సికింద్రాబాద్‌లో ఉన్నప్పుడు దోమల ద్వారా మలేరియా వ్యాధి 1897 సంవత్సరంలో వ్యాప్తి చెందుతుంది అని కనిపెట్టడం వలన ఈనెల 20తేదీను పై విధంగా పిలుస్తున్నారు. ఇందుమూలంగా జివియంసి ఆధ్వర్యంలో దోమల ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్‌గున్యా, మెదడువాపు వ్యాధులను వ్యాప్తి చెందకుండా దోమల పెరుగుదలను అరికట్టుటకు, వాటి ఆవాసములను నియంత్రించుటకు, ప్రజల్లో మార్పు తెచ్చుటకు స్కూల్ విద్యార్థుల ద్వారా అవగాహన పెంపొందించుటకు మంగళవారం ఎంజిఎం హైస్కూలులో చిన్న ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ మలేరియా ఆఫీసర్ డా.ఎడివి.లక్ష్మి ప్రారంభించగా, అసిస్టెంట్ డైరెక్టర్ కెవిఎస్.ప్రసాదరావు, శ్రీకృష్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి, జోనల్ ఆఫీస్ సిబ్బంది, జిల్లా మలేరియా ఆఫీస్ సిబ్బంది, జివియంసి స్టాఫ్ పాల్గొని విద్యార్థులకు వివరంగా వ్యాధుల పట్ల అవగాహన కలిగి వుండాలని తెలియజేయగా, ఎంజిఎం హైస్కూలు(28వవార్డు) హెడ్‌మాస్టర్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం జివియంసి వారి ఆధ్వర్యంలో బయాలజిస్టు కె.పైడిరాజు సమక్షంలో జరిగింది. ప్రసన్నకుమార్, జోన్-3 మలేరియా ఇన్‌స్పెక్టర్, వారి సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సబ్ యూనిట్ ఆఫీస్, డిఎంఓ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఆర్‌ఐ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

## అధిక వడ్డీ రేట్లను ప్రకటించిన బజాజ్ పిన్‌సర్వ్

విశాఖపట్నం: ఎన్‌ఆర్‌ఐ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో బజాజ్ పిన్‌సర్వ్ అధిక వడ్డీ రేట్లను ప్రకటించిందని సంస్థ రిటైల్, కార్పొరేట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సచిన్ సిక్కా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ (ఎన్‌బిఎఫ్‌సి) అంగీకరించే డిపాజిట్లను బజాజ్ ఫిన్‌సర్వ్ గ్రూప్ రుణ సంస్థ అయిన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎన్‌ఆర్‌ఐలకు స్థిర డిపాజిట్లను కొత్తగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులకు 8.95 శాతం వడ్డీ రేటు అందించనున్నట్లు వివరించారు. మల్టీ డిపాజిట్‌తో పాటు సులభంగా పునరుద్ధరణ సౌకర్యాలను కల్పించినట్లు పేర్కొన్నారు. ఎన్నారైలు తమ ఎన్‌ఆర్‌ఓ ఖాతా నుంచి డిపాజిట్ చేయడం ద్వారా బజాజ్ ఫైనాన్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో సులభంగా పెట్టుబడులు పెట్టవచ్చన్నారు. అధిక రాబడి సంపాదించడానికి భారత మార్కెట్లో పెట్టుబడులు పెట్టాలని ఆశిస్తున్న ఎన్‌ఆర్‌ఐ పెట్టుబడిదారుల కోర్కెలను తీర్చడం మా లక్ష్యమన్నారు. స్థిర డిపాజిట్ సురక్షితమైన పెట్టుబడి ఎంపిక అన్నారు. ఎన్‌ఆర్‌ఐలు అటువంటి పెట్టుబడులు పెట్టడానికి నియంత్రణ వాతావరణం చాలా అనుకూలంగా ఉంటుందన్నారు. బజాజ్ ఫైనాన్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్ అత్యధిక స్థిరత్వం రేటింగ్ కలిగి భద్రతకు భరోసా ఇస్తోందని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. 2018 లో 79 బిలియన్ డాలర్లతో భారతదేశం అత్యధికంగా చెల్లింపులను అందుకుందని తెలిపారు. 800 బిలియన్ రూపాయల మొత్తాన్ని ఎన్‌ఆర్‌ఓ ఖాతాల్లో.. పొదుపు ఖాతా బ్యాలెన్స్‌ల రూపంలో ఉంచడంతో చాలా తక్కువ రాబడి సంపాదించారన్నారు.

# జొమాటో రైడర్ల సమస్యలను పరిష్కరించాలంటూ మోకాళ్ళ ప్రదర్శన



గాజువాక: జొమోటో రైడర్ల సమస్యలను పరిష్కరించాలంటూ గాజువాక ప్రాంతానికి చెందిన జొమోటో రైడర్లు జొమోటో యాజమాన్యాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం గాజువాక ప్రాధాన రహదారికూడలి వద్ద సమస్యలను పరిష్కరించాలంటూ వినూత్నంగా మోకాళ్ళ ప్రదర్శన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 400మంది జొమోటో రైడర్లగా విధులు నిర్వహిస్తున్నామని, తొలుత ప్రతీ డెలివరీకి రూ. 45లు, 5కిలోమీ దాటిన డెలివరీకి 10రూపాయలను చెల్లించేవారని ఇప్పుడు యాజమాన్యం చెల్లించకుండా తమకు అన్యాయం చేస్తుందని, దీనిని ప్రశ్నిస్తే మీ ఇష్టం వచ్చినట్లు చేసుకొండని సమాధానం చెబుతుందని ఆందోళనవ్యక్తం చేసారు. 45రుపాయలకు బదులుగా రూ.డెలివరీకి 10రు. చెల్లిస్తుందని, కిలోమీటరర్‌కు 10రు. లెక్కప్రకారం ఇచ్చే డబ్బులుకూడా ఇపుడు 100మీ.లకు ఒక్కరుపాయి చొ.ఇస్తున్నారని వాపోయారు. కొత్తవారిని చేర్చుకోవడం పాతవారికి చెల్లించేదానిలో కోత కోయడం, అడిగితే నిర్లక్ష్యదోరణిగా యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు దారుణమని మండిపడ్డారు. తక్షణమే తమకు అగ్రిమెంటు ప్రకారం కమీషన్ చెల్లించాలని లేని యెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రమేష్, మధు, నాయుడు, డేవిడ్, సతీష్, అశోక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ 44, 31, 15వ వార్డు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం. కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31వ వార్డు నాగేంద్ర, 27వ వార్డు రామానాంద్, తదిలరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23 నుండి శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు




విశాఖపట్నం: ప్రెస్ మీట్ లో పాల్గొన్న స్వామిజి శ్రీ యదురాజదాస వైస్ ప్రెసిడెంట్ హరే కృష్ణ మూవ్మెంట్ కృష్ణ చైతన్యాన్ని వ్యాప్తి చేస్తున్న హరే కృష్ణ ఉద్యమము జగత్ ప్రసిద్ధమైన ఇస్కాన్ బెంగళూరు ఆలయము వారి శాఖగా సాగుతున్నది హరే కృష్ణ మూవ్మెంట్ . భగవద్గీతలో శ్రీ కృష్ణ భగవానుడు అందించిన అమృత సందేశాన్ని విశ్వవ్యాప్తి చేయుట మరియు పూజ్యనీయులైన ఏ.సి .భక్తి వేదాంత శ్రీల ప్రభుపాదులు స్థాపించిన కృష్ణ చైతన్య ఉద్యమ లక్ష్యాలను సఫలీకృతం చేయటము దీనిలక్ష్యం . ఆధునిక సంక్షుభిత పరిస్థితులలో ఈ సందేశాలు మానవాళికి చలివేంద్రంలాంటివి. ఈ బోధనల ఆధారంగా హరేకృష్ణ ఉద్యమ భక్తులు స్థానికంగా అనేక కార్యక్రమములు నిర్వహిస్తున్నారు.

జనులు ఆధ్యాత్మిక ప్రయోజనం పొందుతున్నారు. ఈ లక్ష్య సాధన కోసం ఆగష్టు 23 నుంచి 25 వ తేదీ వరకు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకులను విశాఖపట్నం లోని ఎం.వీ.పి.కాలనీ లో గల ఆళ్వార్ దాస్ గ్రౌండ్ నందు అత్యంత ఘనముగా నిర్వహించడం జరుగుతుంది . భాద్రపద శుక్ల అష్టమినాడు శ్రీ కృష్ణ భగవానుని అవతరణయే శ్రీ కృష్ణజన్మాష్టమి , శ్రీ కృష్ణుడు ఆదిపురుషుడు, దేవాధిదేముడు , అయన నుండియే ఇతర అవతారములన్నియు ఆవిర్భవించాయి.

శ్రీకృష్ణుడు దేవకీ వసుదేవుల అష్టమ గర్భ సంజాతుడు. అయన చతుర్భుజాలతో శంఖు, చక్రం, గధాయు ధములు, పద్మం ధరించి, కౌస్తుభమణితో ప్రకాశిస్తూ, పీతాంబరధారిఐ, వైడూర్య నిర్మితమైన మకుటముతో విరాజిల్లుతూ నీలమేఘశ్యాముడై అవతరించారు.

ఈ పర్వదినము నాటి ఇతర కార్యక్రమాలు 1. అభిషేకము :- ఈ పర్వదినములో నిర్వహించే శుభ కార్యక్రమాల్లో భాగంగా ఆగష్టు 23 వ తేదీ ఉదయం 6 .30 నిముషములకు అభిషేకము వైభవముగా నిర్వహించ బడును.

# ఘనంగా మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ దివంగతనేత రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



సింథియా: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 48వ వార్డు ప్రకాష్‌నాగర్ కాంగ్రేస్‌పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రేస్‌పార్టీ శ్రేణులు ఆద్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 76వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా విశాఖపశ్చిమ కాంగ్రేస్‌నాయకులు గూడెల కోటేశ్వరావు మాట్లాడుతూ అనేక సంస్కరణలను చేపట్టి, బడుగుబలహీనవార్గల అభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. అతి చిన్నవయసులోనే ప్రధానిగా బాద్యతలను చేపట్టారని, 18సం.లకే ఓటు హక్కును కల్పించారని, సాంకేతిక విప్లవానికి రాజీవ్ కారణమని గుర్తుచేసారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానీయుడని కొనియాడారు. రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను మరువలేనివని, దేశం ఎప్పటికీ మరిచిపోని మహానేతని కొనియాడారు. అటువంటి నాయకుడి ఆశయాల సాధనకు మనమందరం కృషిచేయాలని, ఆయన అడుగు జాడలలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ నాయకులు మరియాదాస్, పి.సుశీల, రజియాబేగం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






మన దేశ మాజీ ప్రధాని 75వ జయంతి ఉత్సవాలు నగర కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో మరియు బీచ్‌రోడ్‌లో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తోట వాసుదేవరావు గంప గోవింద రావు, గుత్తల శ్రీనివాసు, చోడ సుధాకర్, యర్రంశెట్టి శ్రీనివాసు, జి. లక్ష్మి, ఎం. వరాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వారోత్సవాలు



విశాఖపట్నం: అఖిలభారత చిరంజీవి అధ్యక్షులు స్వామినాయుడు పిలుపు మేరకు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు సందర్భముగా జిల్లా గౌరవ అధ్యక్షులు ఒమ్మి శ్రీను పర్యవేక్షణలో జిల్లా అధ్యక్షులు రాంకి అద్వర్యంన నేడు స్థానిక కొత్తఅగ్రహారంలో నూతివారి మున్సిపల్ స్కూల్ పిల్లలకు పుస్తకములు, పెన్నులు , చాక్లైట్స్, స్వీట్ పంపిణీ జరిగినవి. సీనియర్ ఫ్యాన్స్ నానాజీ ఈ కార్యక్రమానికి విచ్చేయగా స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు. మరియు కొత్త అగ్రహారం 2వీధిలో సంతపేట మున్సిపల్ స్కూల్ నందు పిల్లలకు పుస్తకములు, పెన్నులు, చాక్లైట్స్, స్వీట్స్ పంపిణీ జరిగినవి. ఈ కార్యక్రమానికి మెగా అభిమానులు రంగ, రాజు, వికాష్, దుప్పాడ చందు, చంటి, వాసు, స్కూలు పిల్లలు పాల్గొన్నారు.

# టివిఎస్ శ్రీచక్ర లిమిటెడ్ వారు టివిఎస్ యూరోగ్రిప్ బ్రాండ్‌ని ప్రవేశపెట్టేరు: యువతే లక్ష్యం

## ద్విచక్రవాహన టైర్ విభాగంలో సారథ్యస్థానం బలోపేతం, టెక్నాలజీ, ఆర్ డి ల్లో నిబద్ధతే లక్ష్యం



హైదరాబాద్: ద్విచక్ర, త్రిచక్ర వాహన టైర్ కంపెనీల్లో ప్రముఖంగా వెలుగొందుతున్న టివిఎస్ శ్రీచక్ర లిమిటెడ్, యువ వినియోగదారులే లక్ష్యంగా, వారి అవసరాలకి అనుగుణంగా వుండేలా బ్రాండ్ టివిఎస్ యూరో గ్రిప్‌ని ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించింది. విస్తృతస్థాయిలో వినియోగదారుతో నిర్వహించిన పరిశోధన, గ్లోబల్ ఆర్‌డిలో, డిజైన్, టెక్నాలజీ ప్లాట్ ఫాంల విషయాల్లో గణనీయమైన కృషి ఫలితంగా టివిఎస్ యురోగ్రిప్ ఆవిష్కృతమైంది. పరిణామంలో భాగంగా, యవ్వనంతో చేరి వుండడానికి, అత్యధిక పనితీరుని అందించడానికి, టివిఎస్ యూరోగ్రిప్ ప్రపంచవ్యాప్త అనుభవం, నైపుణ్యాలతో, భారతదేశంలో తయారై, ప్రపంచవ్యాప్తంగా అమ్ముడవుతోంది.

శ్రీ. పి. విజయరాఘవన్, డైరెక్టర్, టివిఎస్ శ్రీచక్ర లిమిటెడ్ మాట్లాడుతూ, ద్విచక్రవాహనాలకి భారతదేశం ఆశావహమైన మార్కెట్ గానే వుంటుంది, ఇక్కడ బ్రహ్మాండమైన వృద్ధి వుంటుందని మేం నమ్ముతున్నాం. కొత్త తరం భారతీయ రైడర్ల అవసరాలు, ఆశలు తీర్చేలా దృష్టిపెట్టి తయారైన టివిఎస్ యూరోగ్రిప్ ని ప్రవేశపెడుతున్నందుకు మేమందరం ఇప్పుడు ఎంతో గర్వపడుతున్నాం. దీంతో మేం ధైర్యంగా భవిష్యత్తులోకి అడుగుపెడుతున్నాంఅన్నారు.

టివిఎస్ యూరోగ్రిప్ ని ప్రవేశపెట్టడం తమ అభివృద్ధి ఆకాంక్షలని ప్రేరేపిస్తుందని, ప్రత్యేకమైన నైపుణ్యాన్ని సాధించిపెడుతుందని, అది వాహన తయారీదారులతో తమ భాగస్వామ్యాలని బలోపేతం చేసుకోడానికి, రీప్లేస్మెంట్ మార్కెట్లో కొత్త బెంచ్ మార్క్ సృష్టించుకోడానికి దోహదపడుతుందని కంపెనీ నమ్ముతోంది.

కొత్త బ్రాండ్ ప్రవేశపెడుతున్నసందర్భంగా శ్రీ. పి. శ్రీనివాసవరదన్, అధ్యక్షుడు, టివిఎస్ శ్రీచక్ర లిమిటెడ్, మాట్లాడుతూ, ఇప్పటికి 3 దశాబ్దాలుగా, ద్విచక్ర టైరు విభాగంలో సారథ్యస్థానంలో వున్న గ్లోబల్ బ్రాండ్ గా మేం స్థిరపడ్డాం. మేం ఎప్పుడూకూడా, వినియోగదారుల అవసరాలు, వారి ఆకాంక్షలు, స్వప్నాలని అర్థం చేసుకుంటున్నాం, వాటికనుగుణంగా, వారి సవారీ అనుభవాన్ని ఇనుమడింపజేసేలా ఉత్పత్తుల్ని అందిస్తున్నాం. కొత్త తరం రైడర్లు ఎదురుచూసే డిజైన్, అత్యున్నత నాణ్యత, అత్యధిక పనితీరు వంటి అంశాలతోపాటు టివిఎస్ యురోగ్రిప్ కి ఘనవారసత్వం, టివిఎస్ విశ్వాసం కూడా వున్నాయిఅన్నారు.

**ఆర్‌డి మరియు టెక్నాలజీ ఫోకస్**

దేశ విదేశాలకి చెందిన నిపుణులతో కూడిన అత్యాధునిక పరిశోధనా, అభివృద్ధి దన్నుగా అత్యాధునిక సాంకేతికత సాయంతో ఎన్నో ఏళ్ళుగా, టివిఎస్ శ్రీచక్ర లిమిటెడ్ తన ముద్రని విస్తరిస్తూ, తన మైలురాళ్ళని తనే అధిగమిస్తూ ముందడుగేస్తోంది. పరిశ్రమలో ఇప్పుడు సారథ్యస్థానంలో సాగుతున్న జీరో-డిగ్రీ స్టీల్ బెల్టెడ్ రేడియల్ టైర్స్ తో సహ టివిఎస్ యూరోగ్రిప్ క్రింద, మేం 19 ప్రీమియం టైర్ల పోర్టుఫోలియోని ప్రవేశపెడుతున్నాం. ఈ అతిశయమైన పనితీరుని అందించే ఈ టైర్లు అత్యధిక వేగం వద్దకూడా తిరుగులేని స్థిరత్వాన్ని అందిస్తాయి. గంటకు 270 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోడానికి తగినవిగా రేట్ అయినవి.

**టివిఎస్ యూరోగ్రిప్**

శ్రీ పి మాధవన్, ఇవిపి సేల్స్ మార్కెటింగ్, టివిఎస్ శ్రీచక్ర లిమిటెడ్, వీటిని ప్రవేశపెట్టిన సందర్భంగా మాట్లాడుతూ, సవారీలో ఆనందాన్ని జీవన విధానంగా మార్చుకున్న సాహసాలు కోరుకునే రైడర్లు, ఉల్లాస రైడర్ల విభాగంలో ద్విచక్రవాహన టైర్లు ఎదుగుతోంది. ఈనాటి రైడర్లు, ప్రతి క్షణాన్నీ, ప్రతి సందర్భాన్నీ పూర్తిస్థాయిలో అనుభవించాలని, తన తోటివారిని ఇంప్రెస్ చేయాలని, సాధారణంగా జరిగేదానికన్నా ఇంకా ముందుకు వెళ్ళాలని కోరుకుంటున్నారు. అవుట్‌లివ్, అవుట్ పెర్ఫార్మ్ అవుట్‌డూ అనే టివిఎస్ యూరోగ్రిప్ బ్రాండ్ ఐడియా ఈ అంతర్ దృష్టి మీద అధారపడినదే. బైక్ టైర్ విభాగంలో నిపుణులమైనందున, సాంకేతికంగా ఎంతో విస్తృతస్థాయిలో అభివృద్ధిచెందిన, అత్యధిక పనితీరుకలిగిన టివిఎస్ యూరోగ్రిప్ టైర్లతో మేం మా వినియోగదారులని సవారీల భవిష్యత్ లోకి నడిపిస్తాం అన్నారు.

టివిస్ యూరోగ్రిప్ గుర్తింపు బ్రాండ్ తాలూకు సారాన్ని తట్టిలేపింది. ఆవిష్కరణ, అత్యంత మెరుగైన నాణ్యత, అత్యధిక పనితీరుల మేలు కలయికతో ఇది స్పోర్టీగా, వైబ్రెంట్ గా, యువతకి ప్రాతినిధ్యం వహించేలా వుంటుంది.

# హైకోర్టును విశాఖలోనే ఏర్పాటు చేయాలి

## -ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన న్యాయవాదులు




గాజువాక: అన్నిటికీ అనువైన, మౌళిక వసతులు కల్గిన విశాఖలో రాష్ట్ర హైకోర్టును ఏర్పాటు చేయా లంటూ డిమాండ్‌చేస్తూ గాజువాక బార్ అసోషియోషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరిస్తూ నిరసనలను తెలిపారు. ఈ సంధర్భంగా గాజువాక బార్ అసోషియోషన్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస సత్యన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టును విశాఖలోనే ఏర్పాటు చేయాలంటూ ఉత్తరాంధ్రలోని మూడుజిల్లాలోని న్యాయ వాదులు జాయింట్ అసోషియోషన్ ఆధ్వర్యంలో ఈ రోజు విధులను బహిష్కరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో శ్రీ కృష్ణ కమీషన్ సభ్యులుకూడా హైకోర్టు ఏర్పాటుకు విశాఖపట్నం అనువైనదిగా సూచించారని గుర్తుచేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి శ్రీకృష్ణకమీషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా విశాఖలోనే హైకోర్టు ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు జి.రామకృష్ణ, న్యాయవాదులు కె.లీలాప్రసాద్, కళావతి, సీతామహాలక్ష్మి, శ్యాంసుందర్, వై.ఆర్.కె.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ సెంట్రల్‌లో సందడి చేసిన ఎవరు టీమ్ అడవి



విశాఖపట్నం: అఖండ విజయం సాధించిన ఎవరు చిత్ర బృందం,హీరో అడవి శేష్,హీరోయిన్సి రెజీనా ,దర్శకులు వెంకట్ రాంజీ ఎం ఆర్ సెంట్రల్ లో సందడి చేశారు. ఇంతటి అఖండ విజయం సాధించి పెట్టిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపి, అందరితో సరదాగా గడిపి కుర్రకారుతో చిందులువేసి మాట్లాడారు. అనంతరం బ్లాక్ బస్టర్ కేక్ ను కట్ చేశారు.ఈ కార్యక్రమం ఎస్.వీ సినిమాస్ ఆధ్వర్యంలో వీరుమామ వీ టీమ్ ఎంటర్టైన్మెంట్ నేతృత్వంలో జరిగింది.

### నైపుణ్యాల అభివృద్ధి ద్వారా

# యువతకు అవకాశాలు

### గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ




సాగర్‌నగర్: నూతన పారిశ్రామిక విధానాన్ని అర్థం చేసుకోవడం, కార్పొరేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా యువతకు అవకాశాలు పెరుగుతాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. గూగుల్ ఆన్‌లైన్ ప్రొడక్టివిటీ టూల్స్ పై ఇంజనీరింగ్ విద్యార్థులకు నాలుగురోజుల వర్క్‌షాప్‌ను వైస్-ఛాన్సలర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మొబైల్ యాప్ లను అభివృద్ధి చేయడం ద్వారా యువత స్టార్టప్ కంపెనీలను ఏర్పాటు చేసి ఉపాధి పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు సవాళ్ళను ఎదుర్కొగల సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ గంటా సుబ్బారావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌కు ఎంచుకునే అంశాలు వినూత్నంగా ఉండాలని, పరిశ్రమలు ఎదుర్కొనే సవాళ్ళను పరిష్కరించే విధంగా ఇంటర్న్‌షిప్ చేయాలని సూచించారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.ఎలిజిబెత్‌రాణి, ధ్యానహిత ఎడ్యుకేషనల్ సొసైటి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.శైలజ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి, కార్యక్రమ శిక్షణకుడు క్రాంతి పట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మొదలు కానున్న ముడసర్లోవ పార్క్ పనులు

### - సందర్శకులను ఆకట్టుకునేలా సుందరీకరణ
### - వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు



విశాఖపట్నం: ముడసవ ప్రాజెక్టును సందర్శకులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేయాలని వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పార్క్ లోనున్న చెట్లకు పచ్చదనానికి విఘాతం కలగకుండా అభివృద్ధి పనులు చేయాలని, ఈ అభివృద్ధి పనుల వలన ఆహ్లాదకరమైన పర్యావరణాన్ని కల్పించాలని సూచించారు. మంగళవారం ముడస వకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు, కన్సల్టెంట్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పవర్ పాయింట్ ద్వారా ప్రాజెక్టు వివరాలను కమిషనర్ కు వివరించారు. ఈ అభివృద్ధి పనులను 50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నట్లు, అందులో తొలి దశ లో 19 కోట్లతో మౌలిక వసతుల కల్పన, పార్కింగ్, ముఖ ద్వారం, అంఫీ థియేటర్, ప్లే అరెనా, హోటేల్స్, అంతర్గత రహదార్లు, కిడ్స్ జోన్, సెంట్రల్ పార్క్, కల్చరల్ హబ్, తదితర సౌకర్యాలను కల్పించనున్నట్లు అధికారులు వివరించారు. అనంతరం అధికారులతో కలసి ముడశర్లోవ పార్క్ ను, రిజర్వాయర్ ను సందర్శించారు. ఎక్కడెక్కడ ఏ ఏ పనులను చేపట్టాలో మాప్ ల ద్వారా పరిశీలించారు. భవిష్యత్తులో పర్యాటక, పరిశ్రమల పరంగా, ఐ.టి,ఇతర రంగాల అభివృద్ధి లో విశాఖపట్నం అగ్రస్థానం లో ఉంటుందని, అందుకు తగ్గట్టుగానే మన ప్రణాళికలు ఉండాలని అన్నారు. ముడసర్లోవ అనేది చరిత్రాత్మక పర్యాటక ప్రదేశమని, పార్క్ ఆధునీకరణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో శంకుస్థాపన చేయించాలని యోచిస్తున్నామని తెలిపారు. తొలిదశ పనులకు సమగ్రంగా ప్రణాళికలు, ఎస్టిమేట్లను తయారుచేసి టెండర్లను త్వరగా పిలవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఈ రామ్మోహన్, ఈఈ లు భవాని శంకర్, అటవీ అధికారి రాజా రావు , న్యూ ఢిల్లీ కు చెందిన కన్సల్టెంట్ డిజైన్ ఎకార్డ్ ప్రతినిధులు, ఏ.పి.అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికే షన్ కార్పొరేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



### పాతకారునే పడేస్తాం..

# మిగ్‌లను ఎలా వాడతాం



దిల్లీ: ఎంత ఖరీదైన కారైనా బాగా పాతబడిపోతే దాన్ని వాడం. ఎక్కడో షెడ్‌లో పడేస్తాం. లేదంటే దాన్ని అమ్మేసి కొత్త సాంకేతికతతో వచ్చిన కార్లను కొనడంపై దృష్టిపెడతాం. మరి అలాంటిది దేశ భద్రత కోసం వాడే యుద్ధ విమానాల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలి. మన దేశంలో ఇంకా నాలుగు దశాబ్దాల కాలం నాటి మిగ్ -21 యుద్ధ విమానాల వాడుతుండటంపై ఎయిర్ చీఫ్ మార్షల్ బీఎస్ ధనోవా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత వాయుసేనలో ఇంకా 44 ఏళ్లకు పైగా పాతబడిన మిగ్ -21 విమానాలపై వాడకంపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఇటీవల నియంత్రణ రేఖ వద్ద తలెత్తిన ఉద్రిక్తత నేపథ్యంలో పాకిస్థాన్ కూడా అధునాతనమైన ఎఫ్-16 జెట్‌లను వాడుతుంటే మనం మాత్రం ఇంకా మిగ్‌ల కాలంలోనే ఉన్నాం అని వ్యాఖ్యానించారు. పాతబడిన కార్లనే మనం వాడం.. అలాంటిది ఇంకా 44 ఏళ్ల నాటి మిగ్-21లను వాడుతున్నాం అని అన్నారు. దేశ రక్షణలో వాయుసేన- ఆధునికీకరణ అనే అంశంపై దిల్లీలో జరిగిన ఓ సెమినార్‌లో దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాకు చెందిన బేసిక్ వెర్షన్ మిగ్ జెట్‌ల వినియోగానికి ఈ ఏడాది దశలవారీగా స్వస్తి పలుకుతామని చెప్పారు. ఈ మిగ్‌లో చివరిసారిగా ఈ సెప్టెంబర్‌లో తాను వెళ్తానని ఆశాభావం వ్యక్తంచేశారు. మిగ్ -21 యుద్ధ విమానాలు మన వాయు దళంలో 1973-74లో చేరాయి. 2006లో 110 మిగ్-21 జెట్‌లను మిగ్ -21 బైసన్‌గా మార్చారు. అందులో అత్యంత శక్తిమంతమైన మల్టీ మోడ్ రాడార్లు, సమాచార సాంకేతిక వ్యవస్థను అమర్చారు. ఇటీవల వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ మిగ్ బైసన్‌లోనే వెళ్లి పాక్ యుద్ధ విమానాన్ని కూల్చిన విషయం తెలిసిందే.

# అసెంబ్లీ ఫర్నీచర్ ఇంటికా..!?

### కోడెల ఒప్పుకుంటే.. తప్పు ఒప్పవుతుందా?
### డ్రోన్‌లు వాడుతున్నారని రాద్ధాంతం చేస్తున్నారు
### అసెంబ్లీ ఫర్నీచర్ అంటే ప్రభుత్వం సొమ్ము
### అసెంబ్లీలో భద్రతా లోపం .. మంత్రి కురసాల కన్నబాబు



అమరావతి: గత టీడీపీ ప్రభుత్వంలో స్పీకర్‌గా పని చేసిన కోడెల శివ ప్రసాదరావు అసెంబ్లీలో ఫర్నీచర్‌ని ఇంటికి తీసుకెళ్లడం చాలా దారుణమని మంత్రి కురసాల కన్నబాబు విమర్శించారు. ఇప్పుడు దీనిపై విచారణ జరుగుతుంది కాబట్టే ఆ ఫర్నీచర్‌ని తిరిగి ఇచ్చేస్తామని అంటున్నారని, ఒకవేళ విచారణ లేకపోతే దాని ఊసే ఉండేది కాదన్నారు. అసెంబ్లీలో భద్రత లేని కారణంగానే ఇంటికి తీసుకెళ్లానని కోడెల చెబుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. అసెంబ్లీలో లేని భద్రత ఆయన ఇంట్లో ఉంటుందా?, ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆయన తప్పు చేశానని ఒప్పుకుంటే, తప్పు ఒప్పు అవుతుందా అని కన్నబాబు నిలదీశారు. ఇదే పనిని ఒక సామాన్యుడు చేస్తే ఏమంటారు.. దొంగతనమో, చేతివాటమనో అనేవారని ఎద్దేవా చేశారు. ఫర్నీచర్‌ను ఇంటికి తీసుకెళ్లడంపై కోడెలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

వరదల కారణంగా పంటలు నష్టపోయిన చోట మళ్లీ పంటలు వేసుకునేలా ప్రోత్సాహిస్తామన్నారు. పంటలు పోయిన రైతులకు వంద శాతం సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలని కోరుతున్నారని, దీనిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. మినుములు, పెసల విత్తనాలు కూడా సబ్సిడీపై ఇస్తామన్నారు. రాయలసీమకు కృష్ణ నీటిని తరలించామని, కళ్లకు కనిపిస్తున్నా దేవినేని ఉమ, మిగతా టీడీపీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. రాజకీయం కోసమే విమర్శలు చేస్తున్నారని, వరదపై బురద రాజకీయాలు చేశారని కన్నబాబు మండిపడ్డారు. డ్రోన్ కోసం నానా రాద్ధాంతం చేస్తున్నారని, అసలు ఈ రాష్ట్రంలో డ్రోన్ కార్పోరేషన్ ఏర్పాటు చేసింది బాబు కాదా? అని ప్రశ్నించారు. గతంలో గోదావరి పుష్కరాల్లో డ్రోన్ వాడలేదా..?, ప్రభుత్వం వరద వలన ఎవ్వరికి నష్టం లేకుండా చర్యలు తీసుకునేందుకు డ్రోన్ వినియోగించిందన్నారు.

# ఆల్‌టైం రికార్డు స్థాయిలో బంగారం ధర



న్యూఢిల్లీ: బంగారం ధర రోజు రోజుకీ కొత్త గరిష్ఠాలను చేరుతోంది. పది గ్రాముల పసిడి రూ.40వేలకు చేరువగా వెళ్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం నాటి బులియన్ ట్రేడింగ్‌లో 10గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.200 పెరిగి, రూ.38,770 వద్ద ఆల్‌టైం రికార్డు స్థాయి ధరను నమోదు చేసింది. ఆభరణాల తయారీదారుల నుంచి డిమాండ్ తగ్గకపోవడంతో పసిడి ధర అంతకంతకూ పెరుగుతోందని బులియన్ ట్రేడింగ్ వర్గాలు తెలిపాయి. మరోపక్క వెండి ఏకంగా రూ.1,100 తగ్గి రూ.43,900లకు చేరింది.

అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నా దేశీయంగా బంగారం ధర పెరుగుతుండటం గమనార్హం. ముఖ్యంగా వ్యాపారులు, ఆభరణాల తయారీదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉంది. రూపాయి బలహీన పడుతుండటం కూడా బంగారం ధర పెరగడానికి కారణమవుతోంది. అంతర్జాతీయంగా బంగారం ధర స్థిరంగా ఉంది. ఔన్సు 1500 డాలర్ల వరకూ పలుకుతోంది. ఈ వారం చివరిలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ జులై సమావేశ మినిట్స్, జాక్సన్ హోలీ ప్రసంగం ఉన్న నేపథ్యంలో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరతో పోలిస్తే డాలర్ బలంగా ఉంది అని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

మంగళవారం నాటి ట్రేడింగ్‌లో దేశ రాజధాని దిల్లీలో 10గ్రాముల పసిడి రూ.38,770కు చేరింది. గత శనివారం 10గ్రాముల బంగారం రూ.38,670కు చేరి ఆల్‌టైమ్ రికార్డు ధరను నమోదు చేయగా, నేడు ఆ రికార్డు బద్దలైంది.

### బ్యాడ్మింటన్‌లో సంచలనం

# దూకుడు పెంచి.. డాన్‌ను వణికించిన ప్రణయ్



బాసెల్ (స్విట్జర్లాండ్): భారత బ్యాడ్మింటన్ ఆటగాడు హెచ్‌ఎస్ ప్రణయ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో సంచలనం సృష్టించాడు. ఐదుసార్లు ఛాంపియన్, మాజీ నంబర్‌వన్ లిన్ డాన్ (చైనా)ను మట్టికరిపించాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో 21-11, 13-21, 21-7తో విజయ దుందుభి మోగించాడు. మూడో రౌండ్‌కు అర్హత సాధించాడు. తొలి సీడ్ కెంటో మోమోటా (జపాన్), ఎన్రిక్ పెనల్వేర్ మ్యాచ్‌లో గెలిచిన వారితో ప్రణయ్ తలపడతాడు. డాన్ ప్రస్తుతం 11 సీడ్ కాగా ప్రణయ్ 30వ ర్యాంకులో ఉన్నాడు.

తొలిగేమ్‌లో ప్రణయ్ ఎక్కువ శ్రమించలేదు. సునాయసంగా గెలిచేశాడు. ఐతే రెండో గేమ్‌లో డాన్ విజృంభించాడు. తన మునుపటి ఆటతో బెంబేలెత్తించాడు. 21-13 తేడాతో గేమ్‌ను గెలిచి ప్రణయ్‌పై ఒత్తిడి పెంచాడు. అనూహ్యంగా నిర్ణయాత్మక మూడో గేమ్‌లో భారత ఆటగాడు దుమ్మురేపాడు. మొదటి నుంచి దూకుడుగా ఆడాడు. ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పాయింట్లు రాబట్టాడు. గేమ్‌లో విరామ సమయానికి 6 పాయింట్ల ఆధిక్యంలో నుంచి 21-7తో మ్యాచ్ గెలిచాడు. ఇండోనేషియా ఓపెన్- 2018, ఫ్రెంచ్ ఓపెన్-2015లోనూ డాన్‌ను ప్రణయ్ ఓడించడం గమనార్హం.

# 'పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి'

### గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ గిరిజా శంకర్

అమరావతి: సచివాలయ ఉద్యోగాల పరీక్షలను పకడ్బందీగా, సమర్థవంతంగా నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ గిరిజా శంకర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై అధికారులకు అవగాహన కల్పించేందుకు తాడేపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. రేపు సాయంత్రానికి అన్ని జిల్లాల్లో స్ట్రాంగ్ రూమ్‌లు సిద్ధం చేయాలన్నారు. ఈ సారి 1.26 లక్షల ఉద్యోగాలకు 22 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. పరీక్ష నిర్వహణలో ఎక్కడా చిన్నపాటి నిర్లక్ష్యానికి కూడా తావుండకూడదన్నారు. ప్రణాళికబద్ధంగా పరీక్షలను నిర్వహించాలని చెప్పారు. అధికారులంతా బాధ్యతగా పని చేయాలన్నారు.

# మూడు రోజుల లాభాలకు అడ్డుకట్ట



ముంబయి: వరుసగా మూడు రోజుల పాటు కొనసాగిన లాభాలకు అడ్డుకట్ట పడింది. మంగళవారం దేశీయ మార్కెట్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 74 పాయింట్లు నష్టపోయి, 37,328 పాయింట్ల వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 36పాయింట్లు కోల్పోయి 11,017 పాయింట్ల వద్దకు చేరింది.

ఉదయం స్టాక్‌మార్కెట్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆరంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 100 పాయింట్లు లాభపడి 37,507 పాయింట్లకు చేరింది, నిఫ్టీ కూడా 52 పాయింట్ల లాభంతో ముందుకు కదిలింది. అంతర్జాతీయ సానుకూల ధోరణుల కారణంగా ఐటీ షేర్ల హవా కొనసాగింది. అయితే, ఆ తర్వాత నుంచి నెమ్మదిగా నష్టాల బాట పట్టాయి. ముఖ్యంగా ఆర్థిక అనిశ్చితి నెలకొంటుందన్న సందేహాలు మదుపరుల్లో ఉండటంతో మార్కెట్లు నష్టాలకు కారణమైందని ట్రేడింగ్ వర్గాలు తెలిపాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో మారుతీ, టాటా మోటార్స్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ తదితర షేర్లు లాభపడగా, యెస్ బ్యాంక్, బ్రిటానియా, అల్ట్రాటెక్ సిమెంట్, ఇండియాబుల్స్ హెచ్‌ఎస్‌జీ, ఐషర్ మోటార్స్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com